జిల్లాలో రైల్వే హెల్ప్‌లైన్‌లు ఏర్పాటు

నరసాపురం అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి):తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో ఇప్పటికే పలు రైళ్లు రద్దయ్యాయి. ఈ నేపథ్యంలో ప్రయాణీకులకు సమాచారం అందించేందుకు రైల్వేస్టేషన్లలో హెల్ప్‌లైన్‌లను ఏర్పాటు చేశారు. భీమవరం హెల్ప్‌లైన్ నెంబర్ 78159 09402, తాడేపల్లిగూడెం 88182 26162, ఏలూరు 75693 05268, నిడదవోలు 08813 223325 నెంబర్లలో రైళ్లకు సంబంధించిన సమాచారాన్ని ప్రయాణీకులు తెలుసుకోవచ్చు.

రైలుకు దారేది!



ఆరు దశాబ్దాల కల సత్తుపల్లి-కొవ్వూరు రైల్వే లైన్

ఆ రైల్వే లైన్‌కు అడుగడుగునా ఆటంకాలు. మరెన్నో సాంకేతిక సమస్యలు.. పదేపదే సర్వేలు.. వంకరటింకర అలైన్‌మెంట్‌లు.. గడిచిన అరవై ఏళ్లలో మన్యంలో రైలు కూత ఎప్పుడు వినపడుతుందోనని ఆతృతగా ఎదురుచూసిన వారు వృద్ధులయ్యారు. కేంద్ర పెద్దలు కరుణించడంతో మళ్లీ ఆశలు చిగురిస్తున్నాయి. రైల్వే లైన్ల అభివృద్ధికి నిధుల కేటాయింపుతో సత్తుపల్లి-కొవ్వూరు లైను ప్రస్తావన వచ్చింది. సమాంతరంగా సీఎం చంద్రబాబు తాజాగా ఈ లైనుకు భూసేకరణ పూర్తి చేయాల్సిందిగా ఆదేశాలిచ్చారు. అనుకున్నట్టు పూర్తయితే రాబోయే ఆరేళ్లల్లోనే సరికొత్త రైల్వే లైను కల సాకారం కానుంది.

- 60 ఏళ్లలో డజను సర్వేలు
- వాగులు, అడవులు అడ్డంకి
- కొలిక్కిరాని ప్రతిపాదనలు
- ఎట్టకేలకు రైల్వే శాఖ సానుకూలం
- అధికారులతో సీఎం సమీక్ష
- భూసేకరణకు ఆదేశాలు
- గ్రీన్‌ఫీల్డ్ హైవేకు సమాంతరంగా రైల్వేలైన్ ప్రతిపాదన

(ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

ప్రయాణానికి సమయం కలిసొస్తే చాలనేది అందరి ఆశ, ఆకాంక్ష. అందరి ఆశలకనుగుణంగా కొవ్వూరు-భద్రాచలం రైల్వే లైను ప్రతిపాదన రూపుదిద్దుకుంది. 1960లోనే ఈ లైన్ ఏర్పాటుకు ప్రతిపాదించిండంతో తొలి సర్వే కూడా ఆరంభమైంది. ఈ లెక్కన కొత్తగూడెం(భద్రాచలం రోడ్డు) నుంచి సత్తుపల్లి, దమ్మపేట, అశ్వారావుపేట, జీలుగుమిల్లి, బుట్టాయిగూడెం, తాడువాయి, జంగారెడ్డిగూడెం, రాజవరం, పొంగుటూరు మీదుగా కొవ్వూరు రైల్వే లైనుకు తొలి సర్వే నిర్వహించారు. 60 ఏళ్లలో దాదాపు డజను సర్వేలు సాగాయి. వీటిలో నిర్దిష్టంగా ఎనిమిదిసార్లు రైల్వేకు అందాయి. కొవ్వూరు నుంచి భద్రాచలం మార్గంలో పెద్ద సంఖ్యలో కొండవాగులు ఉండడం, ఎక్కువ వంతెనలు నిర్మించాల్సి రావడం, అటవీ ప్రాంతంలో అటవీశాఖ అనుమతులు పెద్ద ఆటంకంగా మారాయి. ఆరు నూరైనా ఈ రైల్వే లైను సాధిస్తామని గడిచిన ఆరుదశాబ్దాల కాలంలో ఎంపీలు, రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీలు గట్టి హామీలు గుప్పించారు. ఈమార్గం మాత్రం ముందుకు సాగలేదు. రైల్వే బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడల్లా ఈ కొత్త రైల్వే మార్గానికి ఎంతెంత కేటాయింపు జరిగిందోనని అందరూ ఆశగా ఎదురు చూడడమే తప్ప కేటాయింపులు మాత్రం లేవు. వాస్తవానికి కొవ్వూరు-భద్రాచలం రైల్వేలైను నిర్మిస్తే దాదాపు 90 కిలోమీటర్ల మేర కలిసివస్తుందని, హైదరాబాద్ వెళ్లే ప్రయాణికులకు సరుకు రవాణాకు అత్యంత వెసులుబాటుగా భావించి ఈ లైనును ప్రతిపాదించారు.

40 ఏళ్ల తరువాత..

భద్రాచలం రైల్వే లైను వ్యవహారంలో 40 ఏళ్ల పాటు సర్వేలు, ప్రతిపాదనలు, పరిశీలనలు కొనసాగుతూనే ఉన్నాయి. ఖమ్మం జిల్లా పరిధిలోని సత్తుపల్లిలో బొగ్గు తవ్వకాలు ఆరంభమైన నేపథ్యంలో షేరింగ్ పద్ధతిలో ఇక్కడికి రైల్వే లైను ఎందుకు విస్తరించరాదని ప్రశ్న తలెత్తడమే తరువాయి వెంటనే ఆచరణలో పెట్టారు. అప్పట్లోనే కొత్తగూడెం నుంచి సత్తుపల్లి వరకు రైల్వే లైను నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దీనికి సింగరేణి రూ.706 కోట్లు వ్యయం భరించగా, దక్షిణ మధ్య రైల్వే దాదాపు రూ.90 కోట్లు తన వాటాగా భరించింది. దీనితో సత్తుపల్లి వరకు బొగ్గు రవాణాకు వీలుగా ఇప్పటికీ రాకపోకలు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ దశలో కొవ్వూరు-భద్రాచలం ప్రతిపాదనలో కొన్ని మార్పులు చేశారు. సత్తుపల్లి నుంచి కొవ్వూరు వరకు రైల్వే లైనుకు ప్రతిపాదనలు తెర ముందుకు రావడంతో రైల్వే శాఖ ఒకటి, రెండుసార్లు సర్వే కూడా నిర్వహించింది. దీనికితోడు ఖమ్మం నుంచి దేవరపల్లి వరకు గ్రీన్‌ఫీల్డ్ హైవేకు అనుమతి వచ్చింది. దీంతో సత్తుపల్లి నుంచి కొవ్వూరు వైపు కొత్త మార్గమంతా గ్రీన్‌ఫీల్డ్ హైవే పొడవునా కొనసాగేలా మార్పులు, చేర్పులకు సిద్ధమయ్యారు. దీనికితోడు జీలుగుమిల్లిలో రక్షణ శాఖ ఆయుధ నిల్వల గిడ్డంగికి ఇటీవల ప్రతిపాదనలు రావడం, కేంద్రం కూడా సమ్మతించడం జరిగింది. కొత్త రైల్వే మార్గం సాగే టి.నరసాపురం ప్రాంతానికి జీలుగుమిల్లి అత్యంత చేరువలో ఉండడంతో అక్కడి నుంచే రక్షణ పరికరాలను ఇతర ప్రాంతాలకు చేరవేయడం సులువుగా ఉంటుందని భావించారు. ఇంకోవైపు కొవ్వూరు-భద్రాచలం రైల్వే లైనులో ఇంతకుముందు ప్రతిపాదించినట్టు డజన్ల కొద్ది వాగులపై వంతెలను అవసరంలేదు. దట్టమైన అటవీ ప్రాంతం మీదుగా రైల్వే లైను వెళ్లనే వెళ్లదు. కేవలం గ్రీన్‌ఫీల్డ్ హైవే పక్కనే సత్తుపల్లి-కొవ్వూరు రైల్వే లైను సాగనుంది. ఈ తాజా ప్రతిపాదనలకు తోడు కేంద్రం ఈమధ్యనే రైల్వే లైన్లకుగాను ఏపీకి ప్రత్యేకంగా మద్దతు ఇచ్చింది.

పట్టాలెక్కనున్న ప్రతిపాదనలు

రైల్వే శాఖ నుంచి సానుకూల సంకేతాలు, తగిన నిధుల కేటాయింపు కలిసి రావడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ అవకాశాన్ని రాష్ట్రానికి పూర్తిగా వినియోగించుకోవాలని భావిస్తున్నారు. దీనిలో భాగంగానే రాష్ట్ర, రైల్వే అధికారులతో ప్రత్యేకంగా సమీక్షించారు. వివిధ రైల్వే మార్గాలకు కేంద్రం నిధుల కేటాయించేందుకు ముందుకొచ్చినందున రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు, వాటి అమలుపై వేగంగా ముందుకు సాగాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సత్తుపల్లి-కొవ్వూరు రైల్వే మార్గానికి అనువైన పరిస్థితులు ఉండడం, ఈ మార్గానికి అవసరమైన భూసేకరణ తక్షణం చేపట్టి పూర్తి చేయాల్సిందిగా సీఎం చంద్రబాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎట్టిపరిస్థితుల్లో రైల్వే లైను వ్యవహారంలో ఎక్కడా జాప్యం ఉండకూడదని, పురోగతి ఉండేలా చూడాల్సిందేనని సూచించారు. దీంతో దాదాపు రూ.2154 కోట్ల వ్యయమయ్యే ఈ రైల్వే మార్గానికి మళ్ళీ జీవం వచ్చినట్టయింది. ప్రత్యేకించి గ్రీన్‌ఫీల్డ్ హైవే పక్కనే రైల్వే మార్గం కూడా కొనసాగితే మెట్టప్రాంతంలో సరికొత్త అధ్యయనం ఆరంభంకాబోతుంది. ఏలూరు ఎంపీ పుట్టా మహేష్‌కుమార్ యాదవ్ కూడా ఇదే అంశంపై కొద్ది రోజుల క్రితమే రైల్వే ఉన్నతాధికారులను కలిసి విన్నవించారు. మెట్ట అటవీ ఏజెన్సీప్రాంత రూపురేఖలు మార్చే రైల్వే లైను పనులకు చర్యలు మరింత వేగవంతం చేయాల్సిందిగా రైల్వే అధికారులకు ఎంపీ విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన ఉన్నతాధికారులు కొద్ది రోజుల వ్యవధిలోనే సీఎం చంద్రబాబు అధికారులతో సమీక్షించి ఈ రైల్వే లైను పూర్తికావడానికి దిశానిర్దేశం చేయడం మరో పరిణామం. అంతా అనుకున్నది అనుకున్నట్టుగా జరిగితే 2030 నాటికి కొత్త లైను మీదుగా రైళ్లు పరుగులు పెట్టే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయి. సత్తుపల్లి నుంచి బొగ్గు నిల్వలను కోల్‌కత్తా వరకు చేరవేయడానికి ఈ మార్గంలో సులభతరం, చౌక అని పలువురు భావిస్తున్నారు.



సహకార ఉద్యోగుల పోరుబాట

- ఉద్యోగ భద్రతకు డిమాండ్
- 26న రాష్ట్రస్థాయి సమావేశం

ముదినేపల్లి, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఉద్యోగులు సమస్యల పరిష్కారానికి పోరుబాట పట్టనున్నారు. ఉద్యోగ భద్రత, జీతాల పెంపు, జీతాల బకాయి తదితర డిమాండ్లు పెండింగ్‌లో ఉన్నాయి. కొత్తగా మరో సమస్య తెరపైకి వచ్చింది. 2019 తర్వాత సంఘాల్లో నియామకాలు చెల్లవని, అలా నియమితమైన ఉద్యోగులను తొలగించాలని ఉన్నతాధికారుల ఆదేశాలు కలకలం రేపాయి. ఏలూరు జిల్లాలో 159 సంఘాల్లో 2019 తర్వాత సుమారు 270 మంది నియమితులయ్యారు. అధికారుల ఆదేశాల నేపథ్యంలో ఏపీ పీఏసీఎస్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రంగంలోకి దిగింది. ఈ నిర్ణయం తగదని సంఘ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. 2019 నాటికి అకారణంగా తొలగించిన ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ అంశాలపై చర్చించేందుకు ఈ నెల 26న విజయవాడలో పీఏసీఎస్ ఉద్యోగుల రాష్ట్రస్థాయి సమావేశాన్ని నిర్వహించనున్నట్లు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొల్లినేని రఘురామ్ తెలిపారు. 2019 తర్వాత నియమితులైన వారిని పర్మినెంట్ చేసి, మిగిలిన ఖాళీలను భర్తీ చేయడం ప్రధాన డిమాండ్ అని తెలిపారు. ఉద్యోగ భద్రతపై ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని రఘురామ్ తెలిపారు.

జిల్లా ప్రభుత్వాసుపత్రికి సమస్యల సుస్తీ

నేడు అభివృద్ధి కమిటీ సమావేశం

ఏలూరు క్రైం, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్ర ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సమస్యల జబ్బుతో కొట్టుమిట్టాడుతోంది. కలెక్టర్ వెట్రిసెల్వి అధ్యక్షతన గురువారం జరిగే సమావేశంలో సమస్యల పరిష్కారం కాగలవని భావిస్తున్నారు. ప్రధానంగా వైద్యుల కొరత వేధిస్తోంది. అత్యవసర విభాగంలో సకాలంలో సేవలందడం లేదు. ఆసుపత్రిలో పడకలు లేక రోగులను చేర్చుకోలేక విజయవాడ, గుంటూరుకు రిఫర్ చేస్తున్నారు. ఆసుపత్రి ఆదాయానికి ఇప్పటికే గండి పడిపోయింది. దానిని తిరిగి గాడిలో పెట్టాల్సిన పరిస్థితి అడ్వైజర్ కమిటీపై ఉంది. ఆసుపత్రి ఆవరణలో క్యాంటిన్, మోడల్ డెయిరీ, మరో ఫ్యాన్సీ షాపు, సైకిల్ స్టాండ్‌కు కరోనా నాటి ఆక్షన్ లేకుండా కొనసాగించారు. లక్షలాది బాకీలు వసూలు కాలేదు. అత్యవసర విభాగం గేటు వద్ద సులభ కాంప్లెక్స్ నిరుపయోగంగా ఉంది. రోగుల సహాయకుల షెడ్ తరగతి గదులకు కేటాయించారు.



ఉడతా..ఉడతా..దోస్తీ..

చూస్తే చాలు ఉరకలు పెట్టే ఉడత.. ఆమెతో కొంతకాలంగా దోస్తీ చేస్తోంది. ఇంట్లో రాజభోగాలు అనుభవిస్తోంది. కొన్నాళ్లక్రితం చెట్టుపై నుంచి జారి పడిన బుల్లి ఉడతను ఆమె రక్షించి కంటికి రెప్పలా చూసుకుంటోంది. ద్వారకాతిరుమలలో మనుబోలు అరుణ కుమారికి ఉడత అనుబంధం.. 6లో



ఆటలపై చిన్నచూపేల ?

ఏలూరు ఇండోర్ స్టేడియంలో బుధవారం వాలీబాల్, కబడ్డీ, ఇతర క్రీడా పోటీలు నిర్వహించారు. మంగళవారం కురిసిన వర్షానికి స్టేడియం బురదమయంగా మారింది. దీంతో పోటీల నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైంది. బురదలోనే పోటీలతో విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు. 6లో

ఆ సబ్ రిజిస్ట్రార్ రూటే వేరు..

- లంచం ఇస్తేనే పని..
- లేఖర్లకు వసూళ్లపై దిశానిర్దేశం
- రిజిస్ట్రేషన్‌లకు గంటల కొద్ది జాప్యం
- అవినీతికి అడ్డా
- పాలకొల్లు రిజిస్ట్రార్ కార్యాలయం

7

పేదల వంటింట్లో

దీపావళి వెలుగు



- ఉచిత గ్యాస్ పంపిణీకి ప్రభుత్వ నిర్ణయం
- తెల్లకార్డుదారులందరూ అర్హులేనా..?
- మార్గదర్శకాల కోసం కార్డుదారుల ఎదురుచూపు

ఏలూరుసిటీ, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): దీపావళి పండుగ నుంచి ఉచిత గ్యాస్ పంపిణీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేస్తామని ప్రకటించింది. ఈ పథకానికి ఎవరు అర్హులు, గ్యాస్ బుకింగ్ ఎలా అనే మార్గదర్శకాలు విడుదల కాలేదు. సమయం దగ్గర పడుతున్నా ఇంకా మార్గదర్శకాలు విడుదల కాకపోవడంతో గ్యాస్ సిలిండర్లు ఎవరు బుక్ చేసుకోవాలనే గందరగోళం నెలకొంది. తెల్ల కార్డుదారుకు ఉచిత గ్యాస్ సిలిండర్లు సౌకర్యం అందే అవకాశాలున్నాయి. గతంలో టీడీపీ పాలనలోనే దీపం పథకం ప్రవేశపెట్టి పేదవర్గాలకు గ్యాస్ కనెక్షన్లను అందజేశారు. కేంద్ర ప్రభుత్వం ఉజ్వల పథకంలో పేదరికం దిగువ కుటుంబాలకు గ్యాస్ కనెక్షన్లను అందించింది. ఇక సీఎస్ఆర్ కనెక్షన్లు కూడా పేదలకే అందించారు. ఈ పథకాలు లేని సమయంలో కూడా తెల్ల కార్డుదారులు సాధారణ గ్యాస్ కనెక్షన్లు పొందారు. ప్రస్తుతం ఉచిత గ్యాస్ పంపిణీ పథకం ఎవరికి వర్తిస్తుందో తెలియడానికి మార్గదర్శకాలు విడుదల కావాల్సి ఉంది. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో పేద వర్గాలకు ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తామన్నారు. ఆ హామీని దీపావళి పండుగ నుంచి నెరవేర్చటానికి రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ముందుగా అర్హులైన వారు గ్యాస్ బుక్ చేసుకుంటే వారు ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం గ్యాస్ ధర చెల్లించాలి. వారికి ప్రభుత్వం అందించే సబ్సిడీ సొమ్ములు వారివారి బ్యాంకు ఖాతాల్లో మూడు రోజుల్లో జమ అవుతాయని చెబుతున్నారు. గ్యాస్ ఎప్పుడు బుక్ చేసుకోవాలి, ఎవరెవరు బుకింగ్ చేసుకోవాలి అన్నవిషయాలకు సంబంధించి ప్రభుత్వ మార్గదర్శకాలు విడుదల కావాల్సి ఉంది.

పేద వర్గాలకు ఊరట

దీపావళి నుంచి ఉచిత గ్యాస్ పథకం అమలులోకి వస్తోందని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడంతో ఉచిత గ్యాస్ విషయంపైనే చర్చలు కొనసాగుతున్నాయి. ఉచిత గ్యాస్ కోసం తెల్లకార్డుదారులు ఎదురుచూపులు చూస్తున్నారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా లభిస్తే తమకు గ్యాస్ భారం తప్పుతుందన్న భావన వారిలో కనిపిస్తోంది. చిన్న కుటుంబాలు వారికి ఈ మూడు గ్యాస్ సిలిండర్లు ఏడాదికి సరిపోతాయని చెబుతున్నారు. అదనంగా గ్యాస్ సిలిండర్ కావాలంటే సొమ్ములు చెల్లించాల్సి ఉంటుందంటున్నారు. ఏలూరు జిల్లాలో గ్యాస్ సిలిండర్ ధర రూ.860 కాగా రవాణా ఖర్చులతో రూ.890 ఉంటుందని చెబుతున్నారు.

జిల్లాలో గ్యాస్ కనెక్షన్లు 6,44,222

ఏలూరు జిల్లాలో మొత్తం గ్యాస్ కనెక్షన్లు 6,44,222 వరకు ఉన్నాయి. దీపం కనెక్షన్లు 1,92,212, ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు 27,639 వరకు ఉన్నాయి. ఇవిగాక సీఎస్ఆర్ గ్యాస్ కనెక్షన్లు 18,243 వరకు ఉన్నామని జిల్లా పౌరసరఫరాల శాఖ నివేదికలు చెబుతున్నాయి. సాధారణ గ్యాస్ కనెక్షన్లు 4,06,128 వరకు ఉన్నాయి. దీపం, ఉజ్వల, సీఎస్ఆర్ పథకాలు లేని సమయంలో తెల్లకార్డుదారులు తమ అవసరాల కోసం సాధారణ గ్యాస్ కనెక్షన్లను పొందాల్సి వచ్చింది. ప్రభుత్వం విడుదల చేసే మార్గదర్శకాల్లో తెల్లకార్డుదారులందరికీ ఈ పథకం వర్తిస్తే వారికి కూడా ప్రయోజనం చేకూరే అవకాశాలున్నాయి.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ పుట్టా మహేశ్, వేదికపై కలెక్టర్, జేసీ

అభివృద్ధిలో జిల్లా అగ్రగామి కావాలి

అధికారులతో ఎంపీ పుట్టా మహేశ్

ఏలూరుసిటీ, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధి, సంక్షేమంతో పాటు అన్ని రంగాల్లో ఏలూరు జిల్లాను అగ్రగామిగా నిలపాలని ఎంపీ, దిశ కమిటీ ఛైర్మన్ పుట్టా మహేశ్ కుమార్ అన్నారు. కలెక్టరేట్‌లో బుధవారం జరిగిన జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ సమావేశంలో పలు పథకాలపై సమీక్షించారు. ప్రభుత్వ పథకాలు, పనుల లక్ష్యాలు సాధించి తీరాలని స్పష్టం చేశారు. మారుమూల గ్రామ ప్రజలకు సైతం కేంద్ర ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే తమ దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటుకు చొరవ చూపాలన్నారు. వ్యవసాయం, యువతకు వృత్తి నైపుణ్య శిక్షణ, ఉపాధి కోసం ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. స్వచ్ఛభారత్ మిషన్, జలజీవన్ మిషన్ కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలన్నారు. కొత్త పారిశ్రామిక విధానం ద్వారా పరిశ్రమలు అభివృద్ధి చెందుతాయన్నారు. పరిశ్రమల స్థాపనకు అనువైన నీటి లభ్యత ఉన్న భూములను గుర్తించాలని అధికారులకు సూచించారు. ఏలూరు రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులపై ఆరా తీశారు. త్వరలో ఏలూరు, నూజివీడు రైల్వే స్టేషన్లను తాము సందర్శిస్తామన్నారు. బీఎస్ఎన్ఎల్, రైల్వే శాఖ ఉన్నతస్థాయి అధికారులు రాకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. వచ్చే సమావేశంలో ఇటువంటి పరిణామాలు ఎదురైతే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను వివరించారు. ఎమ్మెల్యేలు చింతమనేని ప్రభాకర్, సొంగా రోషన్‌కుమార్, ట్రైకార్ ఛైర్మన్ బొరగం శ్రీనివాసరావు, జేసీ పి.ధాత్రిరెడ్డి మాట్లాడారు. జడ్పీ సీఈవో కేఎస్ఎస్ సుబ్బారావు, పలువురు ఎంపీపీలు, అధికారులు పాల్గొన్నారు. కలెక్టరేట్ ఆవరణలో ఎంపీ మహేశ్ మొక్క నాటారు.

పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు

జిల్లాలోని పాఠశాలల్లో ఎంపీ ల్యాడ్స్ నిధులు రూ.2కోట్లతో మౌలిక సదుపాయాలు కల్పించనున్నట్లు ఎంపీ తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ పాఠశాలల్లో సైన్స్ ల్యాబ్‌లు, మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. సీఎస్ఆర్ నిధులు రూ. 4కోట్లతో ఏలూరు ప్రభుత్వ ఆస్పత్రిని మోడల్ ఆస్పత్రిగా మారుస్తామన్నారు. నూజివీడు ట్రిపుల్ ఐటిలో ఆధునిక కిచెన్, ఇతర ఆధునీకరణ పనులకు రూ.13 కోట్ల పనులకు ఆమోదం లభించిందన్నారు.

- దర్శిపర్రులో రిజిస్ట్రేషన్‌కు అడ్డంకి
- తగ్గుతున్న భూముల ధర
- రైతులు కన్నీటి పర్యంతం



రీసర్వే శాపం

పెంటపాడు, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): అధికారుల తప్పిదాలు రైతుల పాలిట శాపంగా మారాయి. వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రజా ప్రతినిధుల ఆదేశాల మేరకు పనిచేసిన అధికారుల తీరు రైతులకు సమస్యలను మిగిల్చాయి. మండలంలోని దర్శిపర్రులో వైసీపీ పాలనలో నిర్వహించిన రీసర్వేతో 800 ఎకరాలు (సర్వే నెంబర్లు 1 నుంచి 251, 254 నుంచి 288) గ్రామానికి సరిహద్దులోని తాడేపల్లిగూడెం పట్టణ పరిధిలో కలిపేశారు. ప్రజా ప్రతినిధుల ఆదేశాను సారం అధికారులు అక్కడితో చేతులు దులుపేసుకున్నారు. ఈ ప్రక్రియ జరిగి సుమారు ఏడాది కావస్తుంది. సర్వే పూర్తయిన నాటి నుంచి రైతుల కష్టాలు మొదలయ్యాయి. పట్టణ పరిధిలో కలిపిన 800 ఎకరాలు ఆన్‌లైన్ జరగలేదు. ఫలితంగా ఆ భూముల రిజిస్ట్రేషన్లు జరగడం లేదు. భూమి అమ్మాలన్నా, కొనాలన్నా కుదరడం లేదు. దీంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. 800 ఎకరాల భూమి దర్శిపర్రు, వల్లూరుపల్లి, తాడేపల్లిగూడెం, తాళ్ళముదునూరుపాడు, జువ్వలపాలెం రైతులవే. వారంతా ఈ పొలాలు దర్శిపర్రు రెవెన్యూ పరిధిలోనే ఉండాలని ఆశిస్తున్నారు. రిజిస్ట్రేషన్ జరగకపోవడంతో భూమి ధరలు పడిపోయాయి. తక్కువ ధరకే భూములను అమ్ముకోవల్సిన దుస్థితి ఏర్పడింది. కనీసం పెళ్లి చేసి ఆడపిల్లకు పొలం రిజిస్ట్రేషన్ చేద్దామన్నా కుదరడం లేదంటూ రైతులు వాపోతున్నారు. అసలు తమ సమస్య తీరుతుందో లేదో కూడా తెలియడం లేదంటూ కన్నీటి పర్యంతమవుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత వైసీపీ చేపటిన రీసర్వే రద్దు చేసినప్పటికి దర్శిపర్రులో 800 ఎకరాల సమస్య పరిష్కారం కాలేదు. సమస్యను పరిష్కరించాలని స్థానిక ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్‌ను కలిసిన రైతులు తమ గోడు వెల్లబోసుకున్నారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులు సమస్య పరిష్కరించాల్సిందిగా ఆదేశాలు కూడా జారీ చేశారు. ఈ నెల 26న గ్రామంలో రీసర్వే గ్రామ సభ జరగనుంది. ఆ సభలో తమ సమస్యను అధికారులు పరిశీలించి పరిష్కారం సూచించాలని రైతులు కోరుతున్నారు.



ఏడాదిగా రిజిస్ట్రేషన్ లేదు

20 సెంట్లు భూమిని కొనుగోలు చేశాను. ఏడాదైనా ఇప్పటికి రిజిస్ట్రేషన్ అవలేదు. దీని గురించి చాలా మంది అధికారులను కలిశాను. కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణ చేస్తున్నా పరిష్కారం కాలేదు. దర్శిపర్రు రెవిన్యూ పరిధిలో ఉంటే సమస్య వచ్చేది కాదు.

పంజా సూర్యనారాయణ, రైతు, దర్శిపర్రు



పేర్లు నమోదు కావడం లేదు

10 ఎకరాలు కౌలు చేస్తున్నాను. గత ప్రభుత్వంలో రీసర్వే తరువాత ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు కావడం లేదు. కౌలు కార్డులు రావడం ఇబ్బందిగా ఉంది. కౌలు కార్డులు లేకుంటే ప్రభుత్వ పథకాలు వర్తించవని చెబుతున్నారు. అధికారులు సమస్య పరిష్కరించాలి.

చెలపాల ముసలయ్య, కౌలు రైతు, దర్శిపర్రు

పంచారామాలకు ప్రత్యేక బస్సులు

- శబరిమలకు ఆధ్యాత్మిక యాత్ర
- దసరాకు రూ.65 లక్షల ఆదాయం



బ్రోచర్ విడుదల చేస్తున్న అధికారులు

ఏలూరు క్రైం, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని ఏలూరు, నూజివీడు, జంగారెడ్డిగూడెం డిపోల నుంచి కార్తీక మాసంలో పంచారామ క్షేత్రాలకు ప్రత్యేక సర్వీసులను నడపనున్నట్లు జిల్లా ప్రజా రవాణాశాఖాధికారి ఎన్‌వీఆర్ వరప్రసాద్ తెలిపారు. ఏలూరు ఆర్టీసీ డీపీటీవో (ఆర్టీసీ ఆర్ఎం) కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతీ ఏడాది అమరావతి, భీమవరం, ద్రాక్షారామం, సామర్లకోట, పాలకొల్లు క్షేత్రాల దర్శనానికి భక్తులను ఆర్టీసీ బస్సులో తీసుకువెళ్లి తీసుకువస్తున్నాయన్నారు. ఈ ఏడాది కూడా ఏలూరు, జంగారెడ్డిగూడెం, నూజివీడు డిపోల నుంచి నవంబర్ 3, 10, 17, 24 తేదీలలో పంచారామాలకు బస్సులు ఏర్పాటు చేశామన్నారు. మూడు డిపోల నుంచి ఆదివారం రాత్రి 8 గంటలకు బస్సులు బయలుదేరి పంచారామాలు దర్శనాలు అనంతరం తిరిగి వస్తాయన్నారు. ఎక్స్‌ప్రెస్‌కు రూ.900, అల్ట్రా డీలక్స్ రూ.1100, సూపర్ లగ్జరీ రూ.1200 చార్జీలు నిర్ణయించబడ్డాయన్నారు.

శబరిమలకు ఆధ్యాత్మిక యాత్ర

ప్రతి సంవత్సరం శబరిమలై యాత్రకు వెళ్లే స్వాములకోసం కొత్త సూపర్ లగ్జరీ, అల్ట్రా డీలక్స్ బస్సులు వచ్చాయన్నారు. స్వాములు కోరిన క్షేత్రాలకు మంచి శిక్షణ కల్గిన డ్రైవర్లతో సుఖప్రదమైన ఆధ్యాత్మిక యాత్రకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. బస్సులు కావాల్సిన వారు సమీప డిపో మేనేజర్లను సంప్రదించి శబరిమలై స్పెషల్ బస్సులు బుక్ చేసుకోవచ్చునని ఆయన సూచించారు.

ఆర్టీసీకి దసరా ఆదాయం

దసరా సీజన్‌లో ఏలూరు, జంగారెడ్డిగూడెం, నూజివీడు బస్సు డిపోల నుంచి అదనపు బస్సు సర్వీసులు నడిపామని, ఆర్టీసీకి రూ.65 లక్షల ఆదాయం వచ్చిందని వరప్రసాద్ తెలిపారు. కష్టించి పనిచేసిన సిబ్బందిని ఆయన ప్రశంసించారు. సమావేశంలో ఏలూరు డిపో మేనేజర్ బి.వాణి, అకౌంట్స్ ఆఫీసర్ వి నరసింహమూర్తి, పర్సనల్ ఆఫీసర్ వేణుగోపాలరావు, పీఆర్వో కెఎల్‌వి నరసింహం పాల్గొన్నారు.



పోలియో నివారణకు వ్యాక్సిన్ అభివృద్ధి చేసిన మొదటి బృందానికి నాయకత్వం వహించిన జోనాస్ సాల్క్ పుట్టినరోజు జ్ఞాపకార్థం పోలియో దినోత్సవం నిర్వహిస్తున్నారు. పోలియోను సమూలంగా తరిమికొట్టేందుకు ప్రజల్లో దీనిపై విస్తృత అవగాహన కల్పించే ఉద్దేశంతో ఏటా అక్టోబరు 24న ప్రపంచ పోలియో దినోత్సవం నిర్వహిస్తున్నారు.

టుడే ఈవెంట్

పిల్లల బంగారు భవిష్యత్తుకు టీకా భద్రత

పరిశుభ్రతతోనే పోలియో నుంచి విముక్తి

వైరస్ జాడలు లేకున్నా పటిష్టమైన పర్యవేక్షణ

నేడు ప్రపంచ పోలియో దినోత్సవం

ఏలూరు అర్బన్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి) : వైరస్ కారణంగా చిన్నారులపై తీవ్రప్రభావం చూపడం ద్వారా ఓ రకమైన పక్షవాతంగా ఏర్పడి పోలియో సంక్షోభానికి దారితీసే పరిస్థితులు ప్రస్తుతం లేకున్నా ముందస్తు నివారణతో అటు ప్రభుత్వాలు, ఇటు తల్లితండ్రులు అప్రమత్తంగా ఉంటున్నాయి. వ్యాధి నిరోధకత తక్కువగా ఉండటం వల్ల సాధారణంగా పోలియో చిన్నపిల్లల్లోనే ఎక్కువగా కనిపిస్తుందనే శాస్త్రీయ రుజువులతో హాట్‌స్పాట్‌లుగా భావించే మురికివాడలు, బహిరంగ మలవిసర్జన ప్రాంతాల్లో నిరంతరం నీటి నమూనాలను సేకరించి ల్యాబ్‌లో పోలియో వైరస్ నిర్ధారణ పరీక్షలు జరుపుతున్నట్టు వైద్య ఆరోగ్యశాఖ వర్గాలు చెబుతున్నాయి. దేశంలో చివరిసారిగా 2011 జనవరిలో పశ్చిమ బెంగాల్ హౌరాలోని ఓ మురికివాడలో పోలియో కేసు నమోదైంది. అప్పటినుంచి ఇంతవరకు కొత్తగా కేసు నమోదు కాకపోవడంతో ప్రపంచ ఆరోగ్యసంస్థ 2012 మార్చి 27న పోలియో రహిత దేశంగా భారత్‌ను ధ్రువీకరించింది. అయినా పొరుగుదేశాలైన పాకిస్థాన్, ఆఫ్ఘనిస్తాన్ తదితర దేశాల్లో పోలియో కేసులు నమోదుకావడంతో మనదేశంలో పోలియో నివారణ కార్యక్రమాలు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. వ్యాక్సినేషన్ కార్యక్రమాలు నూరుశాతం జరిగేలా పర్యవేక్షిస్తోంది.

అందుబాటులోకి ఆధునిక వ్యాక్సినేషన్

చిన్నపిల్లల్లో శరీరంలో ఒకటి లేదా ఎక్కువ భాగాలు కదలకపోవడం, కండరాలు శక్తిని కోల్పోవడం, కూర్చోవడం, నిలబడటం, నడవటం వంటి సాధారణ కదలికలు లేకపోవడం, నోరు, కన్ను, ముఖం నొప్పి, కొందరిలో ఆహారం తినడంలో కష్టంగా ఉండటం, కొందరిలో గుండె వేగంగా కొట్టుకోవడం, ఊపిరి తీసుకోవడంలో ఇబ్బందులు వంటివన్నీ పోలియో (ఏఎఫ్‌పి-ఎక్యూట్ ఫ్లాసిడ్ పెరాలసిస్) లక్షణాలేనని వైద్యనిపుణులు చెబుతున్నారు. కాగా శిశువు జన్మించిన అనంతరం నిర్ణీత వ్యవధిలో వ్యాక్సినేషన్ జరిగినప్పటికీ ప్రతీ లక్షమందిలో వెయ్యిమందికి మళ్ళీ పోలియో సంక్రమించే అవకాశాలు లేకపోలేదని వైద్యపరిశీలనలో తేలినందున అదనపు డోసును తప్పనిసరి చేసినట్టు వైద్యులు వివరించారు. ఈ క్రమంలో జిల్లాకు సంబంధించి అన్ని ప్రభుత్వాసుపత్రుల్లో నెలకు రెండువేలమంది బలహీనంగా వున్న శిశువులకు జీరో పోలియో డోసును ఇస్తున్నట్టు వైద్యులు వివరించారు. ఈ అదనపు డోసువల్ల శిశువులో ప్రొటీన్ ఇమ్యునైజేషన్ వృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.

మురికివాడలపైనే ప్రధాన దృష్టి

పోలియో వైరస్ ప్రధానంగా కలుషిత నీరు, ఆహారం, ప్రదేశాల ద్వారా వ్యాప్తి చెందుతున్నందున అటువంటి పరిస్థితులున్న మురికివాడల్లో పోలియో నివారణ చర్యల్లో భాగంగా నీటిపరీక్షలు, వ్యాక్సినేషన్లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. హైరిస్క్ పాపులేషన్‌గా పరిగణించే నిర్మాణ రంగ కార్మికులు, వలస కార్మికులు నివసించే ప్రాంతాలను గుర్తించి పోలియో నివారణ చర్యలు చేపడుతున్నారు. పరిశుభ్రమైన నీటిని వినియోగించడం, కాలుష్యానికి దూరంగా ఉండటం, పోషక విలువలతో కూడిన తాజా ఆహారాన్ని భుజించడం, వ్యక్తిగత పరిశుభ్రత, చేతులు కడుక్కోవడం, ఇంటిచుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వంటి చర్యలతో పోలియో వ్యాధిని నియంత్రించడమే గాక, పిల్లల భవిష్యత్తుని రక్షించవచ్చునని వైద్య నిపుణులు చెబుతున్నారు.

రెండు రకాల వ్యాక్సినేషన్

డాక్టర్ శర్మిష్ట, డీఎంహెచ్‌వో, ఏలూరు



జిల్లాలోని అన్ని ప్రభుత్వాసుపత్రుల్లో పిల్లల కోసం ఓరల్ పోలియో వ్యాక్సిన్ (ఓపీవీ), ఇంజక్టబుల్ పోలియో వ్యాక్సిన్ (ఐపీవీ)లను పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచాం. ప్రైవేటు ఆస్పత్రుల్లో కూడా ఈ వ్యాక్సిన్‌లు వేసేలా పర్యవేక్షణ ఉంది. తల్లితండ్రులు తమ పిల్లలకు ఈ టీకాలు వేయించడానికి శ్రద్ధ తీసుకోవాలి. పోలియో నివారణ, నియంత్రణ కార్యక్రమాల్లో క్షేత్రస్థాయిలో ఆరోగ్యసిబ్బంది పని చేస్తున్నారు. ఏలూరు జిల్లాలో ఈ ఏడాది సెప్టెంబరు వరకు మొత్తం 2 లక్షల 73 మంది (98 శాతం) పిల్లలకు పోలియో టీకాలు వేశారు.

కలుషిత నీటి ద్వారానే వైరస్

నాగేశ్వరరావు, ఏలూరు జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి



నీరు ప్రవహించే కాల్వల గట్లపై బహిరంగ మలవిసర్జన ద్వారా ఆ నీరు కలుషితమవుతుంది. ఆ నీటిని తాగిన వ్యక్తి శరీరం లోకి లేదా కలుషితమైన ఆహారం తిన్నా పోలియో వైరస్ ప్రవేశించడానికి కారణమవుతుంది. ఏఎఫ్‌పి అనేది కేవలం పోలియో మాత్రమే కాకుండా, ఇతర వైరల్ ఇన్‌ఫెక్షన్లు, బ్యాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్లు లేదా ఇతర నరాల సంబంధిత బలహీనతలకు కూడా దారితీయవచ్చు. శరీరంలోని ఓ భాగం లేదా భాగాలను చలనం లేకుండా పోలియో వైరస్ చేస్తుంది. ప్రాథమికంగా పిల్లల్లోనే కనిపిస్తుంది.

కార్తీకమాసంలో పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులు

దేవదాయ శాఖ ఆర్జేసీ సుబ్బారావు

భీమవరంటౌన్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి) : కార్తీకమాసం సందర్భంగా పంచారామ క్షేత్రాల్లో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షించేందుకు ఫెస్టివల్ అధికారులను నియమిస్తున్నట్టు దేవదాయ ధర్మదాయ శాఖ రీజనల్ జాయింట్ కమిషనర్ సుబ్బారావు తెలిపారు. భీమవరం సోమేశ్వరస్వామి ఆలయంలో విచారణకు వచ్చిన సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. నాలుగు సోమవారాలు, పౌర్ణమి, ఏకాదశి రోజుల్లో ఏర్పాట్లు పర్యవేక్షిస్తారని అన్నారు. ఈరోజుల్లోనే భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుందని వారికి ఇబ్బందులు లేకుండా క్యూలైన్‌లు, మంచినీటి సౌకర్యంతో పాటు పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించామన్నారు. పంచారామాల్లో ఏర్పాట్లుపై పోలీస్, రెవెన్యూ, మునిసిపాల్టీ, వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో ఆలయాల ఈవోలు సమన్వయం చేసుకుని ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించుకోవాలని ఎక్కడా ఎటువంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని సూచించామన్నారు.





అది పోయి..ఇది వచ్చింది..

చరిత్ర

నిజాం పాలనా ఆనవాళ్లు కనుమరుగు

చరిత్ర ఆనవాళ్ళను భావితరాలకు సజీవంగా అందించాల్సిన ప్రభుత్వాలు, అధికారులే చారిత్రిక భవనాలను నేలమట్టం చేసి వాటి స్థానంలో నూతన భవనాలను నిర్మిస్తున్నారు. నూజివీడు మండలంలో నిజాం కాలంనాటి ఆనవాళ్లు కనుమరుగు అయ్యాయి. ఉమ్మడి కృష్ణా జిల్లాలో నాటి నూజివీడు దివాణానికి పక్కనే నూజివీడు నియోజకవర్గంలో ఒక గ్రామంగా ఉన్న బోర్వంచ గ్రామంతో పాటు పరిటాల గ్రామంలో నిజాం పాలన కొనసాగింది. అందుకు కారణం నిజాం సంస్థానానికి కావాల్సిన వస్తు సామాగ్రి మచిలీపట్నం పోర్టు ద్వారా వెళ్ళేది. పోర్టు నుంచి గుడివాడ, గన్నవరం మీదుగా వస్తువులు రవాణా చేసే క్రమంలో బోర్వంచ ఒక విడిది ప్రదేశంగా ఉండేది. ఆ గ్రామాన్ని నిజాం ప్రభువులు తమ ఆధీనంలో ఉంచుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరకుండా ఇక్కడ పోలీస్ నాకా సైతం ఏర్పాటు చేశారు. రెండు సంవత్సరాల క్రితం వరకు ఆ పోలీస్ నాకా భావితరాలకు నిజాం పాలనకు గుర్తుగా ఉండేది. పోలీస్ శాఖ సైతం దానిని గుర్తించకపోయింది. అది ఒక శిథిల భవనంగా భావించి కూలగొట్టారు. గత వైసీపీ ప్రభుత్వం చారిత్రక భవనం స్థానంలో ఆర్బీకే నిర్మాణం చేపట్టింది.

- నూజివీడు టౌన్



సమ్‌థింగ్ స్పెషల్

ఉడుతా..ఉడుతా..దోస్త్..

ద్వారకాతిరుమలలో ఉడుతతో అరుణకుమారి అనుబంధం



"ఇది నేను వెతికితే దొరికిన ప్రేమ కాదు... నన్ను వెదుక్కుంటూ వచ్చిన దోస్తు.." అంటూ మురిసిపోతుంటుంది మనుబోలు అరుణ కుమారి. ఎవరినైనా చూస్తే చాలు ఉరకలు పెట్టే ఉడత.. ఈమెతో కొంత కాలంగా దోస్తీ చేస్తోంది. వారి ఇంట్లో రాజభోగాలు అనుభవి స్తోంది. కొన్నాళ్లక్రితం చెట్టుపై నుంచి జారి ప్రమాదవశాత్తు కిందకు పడిన ఈ బుల్లి ఉడతను ఈమె రక్షించింది..దాన్ని కంటికి రెప్పలా చూసుకుంటోంది. అప్పటి నుంచి అది కూడా అంతే ప్రేమ చూపిస్తూ అరుణ కుమారి చుట్టూ తిరుగుతూ అల్లరి చేస్తుం టుంది. ద్వారకాతిరుమలలోని సంత మార్కెట్ ప్రాంతంలోని అరుణకుమారి ఇంట్లో ఆ..ఉడుత కూడా ఇప్పుడు కుటుంబ సభ్యురాలైపోయింది. ఎదుటి వ్యక్తి నుంచి సహాయం పొంది మరుక్షణమే మర్చిపోయే ఈ రోజుల్లో ఒక చిరుప్రాణి ఎంతో కృతజ్ఞతతో ఆ ఇంట్లో వారితో బంధం ఏర్పరుచుకుంది. వీరిరువురి మధ్య నెలకొన్న ప్రేమాభిమానాలు చూపరులను అబ్బురపరస్తున్నాయి. కన్నబిడ్డలా దానికి నిత్యం సిరంజి ద్వారా పాలు అందిస్తుందామె. బిస్కెట్లు, స్వీట్లు, పెరుగన్నం తినిపించడం చూస్తుంటే తల్లిప్రేమ ఏ ప్రాణిపైనైనా ఒకేలా ఉంటుంది కదా... అనిపిస్తుంది. వీరు ఎక్కడకు వెళ్లినా వారితో పాటే కారులో షికారుకెళుతుంది. ఇదంతా చూసినవారు భలే దోస్తురా బాబూ అంటుంటారు.. "ఒక్కో రోజు కనిపించకుండా మాయమవు తుంటుంది. తర్వాత రోజు దానంతట అదే ఇంటికి వస్తుంది. ఈ లోగా ఏమైందన్న ఆలోచనలతో నా మనసు కకావికల మవుతుంది.. "అంటూ అరుణ కుమారి దాని ముచ్చట్లు చెప్పుకొచ్చారు..

- ద్వారకాతిరుమల



పాలు తాగుతూ.. పెరుగన్నం తింటూ.. దాని ప్రత్యేకమైన బెడ్‌పై రెస్ట్ తీసుకుంటూ..







గడ్డిలోనే కూర్చున్న క్రీడాకారులు.. టెంట్ ఉన్నా కూర్చునే పరిస్థితి లేదు.. ఎండలో ఆరుబయటే కూర్చున్న విద్యార్థులు

ఆటలపై అంత చిన్నచూపేల ?

బురదలోనే స్కూల్ గేమ్స్ పోటీలు

టెంటూ లేదు..కుర్చీలూ లేవు

తాగేందుకు చుక్కనీరు లేదు

వెల్లువెత్తిన విమర్శలు

ఏలూరు రూరల్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): జిల్లాస్థాయి క్రీడాపోటీల నిర్వహణకు ముందస్తు ప్రణాళిక లేకపోవడంతో క్రీడాకారులకు ఇబ్బందులు తలెత్తాయి. ప్రభుత్వ పాఠశాల్లో విద్యార్థుల్లో దాగివున్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారులు ఎస్.జి.ఎఫ్ (స్కూల్‌గేమ్ ఫెడరేషన్)క్రీడలు నిర్వహిస్తున్నారు. ఏలూరు ఇండోర్ స్టేడియంలో బుధవారం వాలీబాల్, కబడ్డీ, ఇతర క్రీడా పోటీలు నిర్వహించారు. మంగళవారం కురిసిన వర్షానికి స్టేడియం బురదమయంగా మారింది. దీంతో పోటీల నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైంది. దీనికితోడు విద్యార్థులతో పాటు పీడీలు కూర్చొ నేందుకు కనీసం కుర్చీ కూడా వేయలేని పరిస్థితి . మంగళవారం ఇండోర్ స్టేడియంలో స్కేటింగ్ పోటీలు నిర్వహించారు. ఆ పోటీలకోసం వేసిన టెంట్ కిందకు వెళ్లి సేదతీరారు. బురదలోనే పోటీలు నిర్వహించారు. మంచినీరు కూడా లేదని కొంతమంది ఫిజికల్ డైరక్టర్లు వాపోయారు. మధ్యాహ్నం భోజనం అన్న క్యాంటీన్‌లో పెట్టించి చేతులు దులుపుకునే తీరును పలువురు విమర్శిస్తున్నారు. స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే పోటీల్లో సత్తాచాటిన విద్యార్థులకు ఉన్నతవిద్య, ఉద్యోగాల్లో అవకాశాలు మెండుగా ఉంటాయి. అందుకనే వీటిలో పాల్గొనేందుకు విద్యార్థులు ఆసక్తి కనబరుస్తారు. ప్రభుత్వం పోటీల నిర్వహణకు తగిన నిధులు కేటాయిస్తుంది. మరి ఆ నిధులు ఎస్‌జీఎఫ్ ప్రతినిధులు ఖర్చుచేసిన దాఖలాలు కనిపించలేదు. అధికారులు కూడా తూతూమంత్రంగా ఏర్పాట్లు చేయడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.





ఏలూరు స్టేడియంలో నిర్వహించిన స్కూల్‌గేమ్స్ కబడ్డీ పోటీల్లో తలపడుతున్న క్రీడాకారులు



గోవా ముఖ్యమంత్రి చేతుల మీదుగా జాతీయ పారా స్విమ్మింగ్ ఛాంపియన్ షిప్ ట్రోఫీ అందుకుంటున్న భవానీ కార్తీక్

పారా స్విమ్మింగ్ ఛాంపియన్‌గా భవానీ కార్తీక్

జంగారెడ్డిగూడెం, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి) :జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన న్యాయవాది బుడిగిన నాగేంద్రకుమార్ తనయుడు భవానీ కార్తీక్ గోవాలో జరిగిన 2024 జాతీయ పారా స్విమ్మింగ్ టోర్నమెంట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచాడు. గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ చేతులమీదుగా 2024 జాతీయ పారా స్విమ్మింగ్ ఛాంపియన్ షిప్ ట్రోఫీ అందుకున్నాడు. గోవాలో ఈ నెల 19 నుంచి 22 వరకు జరిగిన స్విమ్మింగ్ పోటీల్లో పాల్గొన్న కార్తీక్ మూడు ఈవెంట్లలో మూడు స్వర్ణ పతకాలు సాధించి బెస్ట్ స్విమ్మర్‌గా ఎంపికై ట్రోఫీ అందుకోవడంతో పాటు, సరికొత్త రికార్డు నెలకొల్పాడు. దీంతో 2025 సెప్టెంబరులో సింగపూర్‌లో జరగబోయే అంతర్జాతీయ పారా ఛాంపియన్ షిప్‌లో భారతదేశం తరుపున ప్రాతినిధ్యం వహించడానికి అవకాశం దక్కింది. 2023లో ఈజిప్టులో జరిగిన అంతర్జాతీయ స్విమ్మింగ్ పోటీల్లో సిల్వర్,బ్రాంజ్ మెడల్స్ సాధించాడు. సింగపూర్‌లో జరగబోయే అంతర్జాతీయ ఛాంపియన్‌షిప్ సాధించడమే లక్ష్యమని కార్తీక్ చెప్పాడు. భవానీ కార్తీక్, అతన్ని ప్రోత్సహించిన తండ్రిని పలువురు అభినందించారు.

పట్టుదలతో పైపైకి ఎగిరాడు..

హైజంప్‌లో జిల్లా ఫస్ట్ సాధించాడు

తాడేపల్లిగూడెం రూరల్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): నిరుపేద రైతు కుటుంబంలో పుట్టిన ఆ యువకుడు తన బలం తెలుసుని ఆ బలానికి తర్ఫీదు జోడించి హైజంప్‌లో పశ్చిమ జిల్లాలోనే ప్రథమస్థానంలో నిలిచాడు. తాడేపల్లిగూడెం మండలం కొమ్ముగూడెంకు చెందిన పూరెళ్ల నానిబాబు హైజంప్‌లో అండర్-17 కేటగిరీలో ప్రథమ స్థానం సాధించాడు. గతేడాది ఇదే విభాగంలో జిల్లాలో నాలుగో స్థానంలో నిలిచిన నానిబాబు మరింత పట్టుదలతో ప్రాక్టీస్ చేసి ఏడాదిలో తనేంటో నిరూపించుకున్నాడు. తన శ్రమకు వ్యాయామ ఉపాధ్యాయురాలు కొత్తా సుభద్ర తర్ఫీదు తోడైంది. విజేతగా నిలిచి తోటి క్రీడాకారుల నుంచి ఉపాధ్యాయ సిబ్బంది నుంచి అభినందనలు పొందుతున్నాడు. నానిబాబు అన్న గిరీష్ కూడా గతేడాది షాట్‌పుట్‌లో జిల్లాలో మూడో స్థానం సాధించాడు. నానిబాబు తండ్రి సుబ్బారావు కూలిపనులు చేస్తు జీవనోపాధి కోసం సీజన్‌లో కొబ్బరి బొండాలు విక్రయిస్తుంటాడు. తన తండ్రి కష్టం చూసిన నానిబాబు తన ప్రతిభను క్రీడలకు మాత్రమే పరిమితం చేయకుండా ఇటు చదువులోనూ సత్తా చాటుతున్నాడు. తనకు మొదటి నుంచి క్రీడలంటే ఇష్టమని క్రీడల ద్వారానే ఆర్మీలో చేరి సేవలందించాలనే లక్ష్యంగా చదువుతున్నట్టు నాని బాబు చెప్పాడు. ఏం చేసైనా నాన్న కష్టం పోగొట్టాలనే పట్టుదలతో ముందుకు వెళుతున్నట్టు వివరించాడు.



హైజంప్ ప్రాక్టీస్ చేస్తున్న నానిబాబు



విద్యార్థులకు భగవద్గీత కంఠస్థ పోటీలు

ఏలూరు కార్పొరేషన్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి) : టీటీడీ, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో డిసెంబర్ 11వ తేదీన గీతా జయంతి సందర్భంగా విద్యార్థులకు భగవద్గీత కంఠస్థ పోటీలు నిర్వహిస్తున్నట్టు జిల్లా అధికారి సుబ్రహ్మణ్యం తెలిపారు. డిసెంబరు 1న మొగల్తూరులోని రామాలయం వద్ద, 8న జంగారెడ్డిగూడెం కన్యకాపరమేశ్వరి ఆలయం వద్ద పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. జూనియర్ విభాగంలో 6, 7 తరగతులు, సీనియర్ విభాగంలో 8, 9 తరగతుల వారు అర్హులని ప్రతీ విభాగానికి సంబంధించి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేస్తామన్నారు. 18 సంవత్సరాలలోపు వారిని జూనియర్లుగా, పైబడిన వారిని సీనియర్‌లుగా పరిగణించి పూర్తిస్థాయి పోటీలు నిర్వహిస్తామని దీనికి కూడా నగదు బహుమతులు ఉంటాయన్నారు. వివరాలకు 94929 41754 నంబరులో సంప్రదించాలన్నారు

స్పోర్ట్స్ కాలమ్



ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌కు మోగల్లు విద్యార్థులు

పాలకోడేరు, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి) అథ్లెటిక్స్‌లో రాష్ట్రస్థాయి పోటీలకు మోగల్లు జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు అండర్ - 17, 14 విభాగాల్లో ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు త్రినాధుడు తెలిపారు. ఈనెల 22వ తేదీన గోపన్నపాలెం ఎస్ఎస్ఆర్‌జీసీపీఈ పాఠశాలలో జరిగిన స్కూల్ గేమ్స్‌లో అండర్- 17 బాలుర విభాగం నుంచి ఎస్‌డీఎన్ ప్రకాశ్, అండర్ - 14 బాలికల విభాగంలో ప్రణవి ఎంపికయ్యారని తెలిపారు. పీడీ వీరమల్లు రాంబాబు, విద్యార్థులను సర్పంచ్ కృష్ణకుమారి, శ్రీనివాస్, పాఠశాల ఎస్ఎంసీ ఛైర్మన్ సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు అభినందించారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు దండగర్ర విద్యార్థి



వ్యాయామ ఉపాధ్యాయుడితో వెంకటేష్

తాడేపల్లిగూడెం రూరల్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు తాడేపల్లిగూడెం మండలం దండగర్ర విద్యార్థి ఊబా వెంకటేష్ ఎంపి కైనట్టు హెచ్‌ఎం చంద్రశేఖర్ బుధవారం తెలి పారు. ఏలూరులో జరిగిన 68వ స్కూల్ గేమ్స్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన వెంకటేష్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్టు వివరిం చారు. వ్యాయామోపాధ్యాయుడు బడుగు చంద్రశేఖర్, విద్యార్థిని సర్పంచ్ పిల్లా రాంబాబు, హెచ్‌ఎం అభినందించారు.



ఎంపికైన క్రీడాకారులు

ఉత్సాహంగా రోలర్ స్కేటింగ్ పోటీలు


ఏలూరు రూరల్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం రోడ్డు రోలర్ స్కేటింగ్ ఎంపిక పోటీలు ఉత్సాహంగా జరిగాయి. జరిగిన పోటీల్లో 25 మంది బాలురు, పదిమంది బాలికలు ప్రతిభ కనబరిచారు. వీరిని రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీలకు ఎంపిక చేసినట్లు అసోసియేషన్ జిల్లా కార్యదర్శి కానాల రమేష్ తెలిపారు. 11 ఏళ్ళ నుంచి 14 ఏళ్ల గ్రూప్‌లో ఎన్.భువనరత్న శ్లోకా ప్రథమస్థానం, లక్ష్మిసు దీప్తి ద్వితీయస్థానం, సిహెచ్ లక్ష్మి లావణ్య మూడోస్థానం సాధించారు. బాలుర విభాగంలో పవన్‌సాయి మణికంఠ ప్రథమ, జైవర్ధన్ ద్వితీయ, ఇశాంత్ రాజ్ తృతీయస్థానం సాధించారు. ఇన్‌లైన్ స్కేటింగ్‌లో బాలుర విభాగంలో కె.జయ సుగుణరావు ప్రథమ, తేజ, ఆదిత్య రెండో స్థానం, కుశాల్ తృతీయస్థానం, బాలికల విభాగంలో వి.సహస్ర ప్రథమస్థానం సాధించారు. వీరంతా నవంబర్‌లో కాకినాడలో జరిగే రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీల్లో పాల్గొంటారని రమేష్ తెలిపారు.

కొలను కాదు..పొలం !

ఫొటో స్టోరీ

తామరపూలతో నిండిపోయిన దీన్ని చూస్తే ఎవరైనా ఆహా.. భలే ఉంది కదా.. అనుకుంటారు. ఈ తామర పూల అందాలను ఆస్వాదిస్తారు. కానీ ఇది వరిచేను.. ఇటీవల వరదలకు ఆకివీడు మాదివాడ ఆయకట్టు పరిధిలో వరిచేలో నీరు నిలిచిపోయింది. ఆ వరద నీటిలో తామర, తూడు పెరిగిపోయింది. దాంతో పాటు కలువలు చూపర్లకు కనువిందు చేస్తున్నాయి. అయితే రైతుకు మాత్రం కన్నీరే మిగిలింది. సాగు చేసిన చేనునే చేసేది లేక అలా వదిలేశాడు..

- ఆకివీడు



ఆ.. సబ్ రిజిస్ట్రార్ రూటే వేరు !

» లంచం ఇస్తేనే పని.. మాజీ ప్రజా ప్రతినిధి వద్ద డిమాండ్
» లేఖర్లకు వసూళ్ళపై దిశానిర్దేశం
» రిజిస్ట్రేషన్‌లకు గంటల కొద్దీ జాప్యం
» రిజిస్ట్రార్‌పై గతంలోనూ ఆరోపణలు
» అవినీతికి అడ్డా పాలకొల్లు రిజిస్ట్రార్ కార్యాలయం



పాలకొల్లు, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): పాలకొల్లు సబ్ రిజిస్ట్రార్ రూటేవేరని సర్వత్రా చర్చించుకుంటున్నారు. ఈ నెల 18వ తేదీన పాలకొల్లు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఎస్ఏఎస్ ఫుల్ అడిషనల్ చార్జిగా సుధారాణి బాధ్యతలు స్వీకరించారు. అయితే ఆమె ఇక్కడ డ్యూటీలో చేరినప్పటి నుంచి వివాదాస్పదంగా వ్యవహరిస్తున్నట్లు సంబంధిత కార్యాలయం లోనే గుసగుసలు వినిపించాయి. ఇదిలా ఉండగా మంగళవారం స్థానిక మాజీ ప్రజా ప్రతినిధి ఒకరు రిజిస్ట్రేషన్ కోసం సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వచ్చారు. సంబంధిత రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయడానికి మాజీ ప్రజా ప్రతినిధిని ఆమె లంచం డిమాండ్ చేసినట్లు సమాచారం. సీఎం చంద్రబాబుతో అత్యంత సన్నిహితంగా మెలుగుతూ ఉండే ప్రజా ప్రతినిధినే (మాజీ) సబ్ రిజిస్ట్రార్ లంచం అడగటం సర్వత్రా చర్చనీయాంశం అయ్యింది. ఈ విషయమై మాజీ ప్రజా ప్రతినిధిని ఆంధ్రజ్యోతి వివరణ కోరగా రిజిస్ట్రేషన్‌కు సంబంధిత రిజిస్ట్రార్ తనను లంచం అడగటం వాస్తవమేనన్నారు. అయితే తాను ఇవ్వడానికి నిరాకరించానని పని పూర్తి అయ్యిందని తెలిపారు. విశేషం ఏమిటంటే సదరు ప్రజా ప్రతినిధి స్థిరాస్తి కొనుగోలు చేయలేదు. బ్యాంక్ మార్ట్‌గేజ్‌కు సంబంధించి రిజిస్ట్రేషన్‌కు వెళ్ళిన సందర్భంలో లంచం అడగడం గమనార్హం. ఇలా ఉండగా సబ్ రిజిస్ట్రార్ సుధారాణి స్థానికంగా ఉండే దస్తావేజు లేఖర్లతో సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశంలో ఏ పనికి ఎంత వసూలు చేయాలనే అంశంపై దిశా నిర్దేశాలు చేసినట్లు పేరు చెప్పడానికి ఇష్టపడని ఒక లేఖరి తెలిపారు. వసూలు విషయంలో క్రమశిక్షణ పాటించాలని కక్షిదారులు వద్ద తీసుకున్న మొత్తం సొమ్ము కొంత నొక్కేయకుండా నేరుగా ఇవ్వాలని లేఖర్లను ఆదేశించినట్లు తెలిసింది.

రిజిస్ట్రేషన్లలో జాప్యం

పాలకొల్లులో రిజిస్ట్రేషన్ ప్రక్రియలో తీవ్ర జాప్యం జరుగుతున్నది. ఒక్కొక్క రిజిస్ట్రేషన్‌కు సుమారు 2 గంటలు సమయం పడుతుందని ఆస్తి కొనుగోలు దారులు అమ్మకం దారులు వాపోతున్నారు. మరో వైపు ఈసీలు, నకళ్ళకు దరఖాస్తులు చేసుకుంటే రెండు మూడు రోజులకు గాని ఇవ్వడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొత్తగా సబ్ రిజిస్ట్రార్ సుధారాణి బాధ్యతలు తీసుకున్న తరువాత సైతం పనులు ఏమంత మెరుగుపడలేదని పలువురు లేఖర్లు చెబుతున్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో అంతగా అనుభవం లేకపోవడంతో గంటలు కొద్ది వేచి ఉండాల్సి వస్తుందని చెబుతున్నారు. ఈసీలకు రెండు రోజులు, నకళ్ళకు మూడు రోజులు ఆస్తి విలువ సర్టిఫికెట్‌లకు అదే సమయం పడుతుందని కార్యాలయానకి వెళ్ళిన పౌరులు చెబుతున్నారు. ఇదేవిధానం కొనసాగితే తాము రిజిస్ట్రేషన్‌లకు ఇతర ప్రాంత కార్యాలయాలకు వెళతామని పలువురు లేఖర్లు హెచ్చరించడంతో తన పనితీరు మెరుగు పరుచుకుంటానని రిజిస్ట్రార్ హామీ ఇచ్చిందని ఒక లేఖరి తెలిపారు. కాగా ఈ సబ్‌రిజిస్ట్రార్‌పై గతంలోనూ కూడా పలు అవినీతి ఆరోపణలు ఉన్నట్లు తెలిసింది.

లంచం ఆరోపణల్లో నిజం లేదు
సబ్ రిజిస్ట్రార్ సుధారాణి

సంబంధిత ఆరోపణలపై సబ్ రిజిస్ట్రార్‌ను ఆంధ్రజ్యోతి వివరణ కోరగా లంచం ఆరోపణలలో నిజంలేదని అన్నారు. తాను ఎవరిని లంచం అడగలేదని రిజిస్ట్రేషన్‌లు వేగవంతంగానే జరుగుతున్నాయని ఈసీలు,నకళ్ళు నిర్ణీత సమయంలోనే ఇస్తున్నామని తెలిపారు. కార్యాలయ సిబ్బందిని సైతం అటువంటి వాటి జోలికి వెళ్ళవద్దని చెప్పానని తెలిపారు.

క్రైమ్ కార్నర్

పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆత్మహత్యాయత్నం



ఏలూరు క్రైం, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేయడానికి వెళ్తున్న అక్కకు తోడుగా వచ్చిన చెల్లిని అక్కడ అక్క అత్తింటివారు సూటిపోటి మాటలతో వేధించడంతో తీవ్ర మన స్థాపానికి గురై పోలీస్ స్టేషన్ వద్ద బాత్ రూమ్‌లోకి వెళ్ళి చున్నీతో ఉరి వేసుకుని ఆత్మహత్యాయ త్నానికి పాల్పడింది. వివరాల ప్రకారం.. ఏలూరు త్రి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వట్లూరు సమీపంలోని శౌరీపురంనకు చెందిన చొదిమెళ్ళ శైలజ (22)కు 2017లో పెదవేగి మండలం కవ్వగుంట గ్రామానికి చెందిన చొదిమెళ్ళ రమేష్‌కు ఇచ్చి వివాహం చేశారు. శైలజ చెల్లి స్వరూప ఇంటర్మీడియట్ చదివింది. ఆమె కొద్ది నెలల క్రితం విజయవాడలో జాబ్ చేయడానికి వెళ్ళి రూమ్ తీసుకుని ఉంటుంది. నెల రోజుల క్రితం శైలజ తన భర్తతో గొడవ జరగడంతో పిల్లలను తీసుకుని పుట్టింటికి శౌరీపురం వచ్చేసింది. ఏలూరు మహిళా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేద్దామంటూ చెల్లి స్వరూప తన అక్కకు ధైర్యం చెప్పి బుధవారం ఉదయం ఏలూరు దిశ పోలీస్ స్టేషన్‌లో రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. దీంతో అక్కడ ఉన్న పోలీసులు వెంటనే రమేష్‌ను తన కుటుంబ సభ్యులను స్టేషన్‌కు రావాలని చెప్పడంతో వారు మధ్యాహ్నానికి వచ్చారు. పెద్దల ద్వారా తమ సమస్య పరిష్కరించుకుంటామని కొంత సమయం కావాలని వారు పోలీసులను కోరి పక్కనే ఉన్న దర్గా వరకు వచ్చేశారు. అయితే ఫిర్యాదు చేయడానికి కారణం స్వరూపేనని శైలజ భర్త అతని కుటుంబ సభ్యులు స్వరూపను దుర్భాషలాడి దాడి చేయడానికి ప్రయత్నించారు. దీంతో స్వరూప తీవ్ర మనస్థాపానికి గురై పోలీసు స్టేషన్ దగ్గరలో ఉన్న బాత్‌రూమ్ లోకి వెళ్ళి చున్నీతో ఉరివేసుకుంది. దీంతో ఆమెను కిందకు దించి పోలీస్ జీపులో ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆమె పరిస్థితి ప్రమాదకరంగా ఉందని వైద్యులు విజయవాడకు రిఫర్ చేశారు. ఈ సంఘటనపై ఆసుపత్రి వైద్యులు ఎమ్మెల్సీగా నమోదు చేసి ఆసుపత్రి ఔట్ పోస్టు పోలీసులకు సమాచారం ఇచ్చారు.

రామమందిరం చోరీ కేసులో ఇద్దరి అరెస్టు

లక్షా 25 వేల విలువైన వెండి, బంగారు వస్తువులు స్వాధీనం



నిందితుడిని అరెస్టు చేసి వివరాలు చెబుతున్న డీఎస్పీ శ్రావణ్ కుమార్

ఏలూరు క్రైం, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి) : ఏలూరు రామకోటి ఆవరణలోని రామమందిరంలో చోరీకి పాల్పడిన ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశామని డీఎస్పీ డి.శ్రావణ్ కుమార్ చెప్పారు. రామ మందిరంలో ఈనెల 17వ తేదీ రాత్రి గేట్లు తాళాలు పగులగొట్టి వెండి, బంగారు వస్తువులు, ఐదు వేల రూపాయల నగదు అపహరించుకుపోయారు. ఏలూరు గజ్జల వారిచెరువు ప్రాంతంలో బుధవారం ఉదయం అనుమానాస్పదంగా తిరుగుతున్న ఏలూరు తూర్పువీధి గంగానమ్మగుడి ప్రాంతానికి చెందిన తిరుమల రామశివ (40) ఏలూరు మరడాని రంగారావు కాలనీకి చెందిన గడ్డి విజయ్ కుమార్ అలియాస్ నాని (25)లను అదు పులోకి తీసుకుని విచారించారు. ఈ నేరానికి పాల్పడింది వారేనని గుర్తించి వారి నుంచి లక్షా 25 వేల రూపాయల విలువైన వెండి, బంగారు వస్తువులు, రూ.1630 నగదు స్వాధీనం చేసుకున్నారు. సీఐ జి సత్యనారాయణ, ఎస్ఐ మదీనా బాషా పాల్గొన్నారు.

ఫైనాన్స్‌పై జేసీబీ కొనుగోలు చేసిన ఎంపీటీసీ పరారీ

గాలించి తీసుకువస్తుండగా అనుమానాస్పద మృతి
పోలీసుల అదుపులో 12 మంది నిందితులు



జగన్నాథం (ఫైల్)

ముసునూరు, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): జేసీబీ వాహనం కొనుగోలు చేసిన వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందటంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ముసునూరు ఎస్సై ఎం.చిరంజీవి తెలిపిన వివరాల ప్రకారం ఏలూరు జిల్లా ముసునూరు మండలంలోని కాట్రేనిపాడు గ్రామానికి చెందిన గుత్తి నాగబాబు ఫైనాన్స్‌పై కొనుక్కున్న జేసీబీ వాహనాన్ని ఏడాది క్రితం చిత్తూరు జిల్లా పాలసముద్రంకు చెందిన ఎంపీటీసీ కంచి జగన్నాథం (46) అనే వ్యక్తికి అమ్మాడు. కంటిన్యూషన్ ఫైనాన్స్‌పై కొనుగోలు చేసి జగన్నాథం ఫైనాన్స్ వాయిదాలు చెల్లించకుండా, యాజమాని ఫోన్‌కి అందుబాటులోకి లేకుండా, వాహనాన్ని వేరే వ్యక్తికి అమ్ముకున్నాడు. యజమాని నాగ బాబుకు ఫైనాన్స్ ఇచ్చిన వారి నుంచి ఒత్తిడి ఎక్కువవడంతో రెండు నెలలు క్రితం ముసునూరు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ క్రమంలో శ్రీకాకుళం, రాజమండ్రి, ఏలూరు, కర్నూలు జిల్లాలకు చెందిన జగన్నాథం బాధితులు కొంతమంది, నాగబాబు కలిసి ఈ నెల 21న చిత్తూరు వెళ్ళి జగన్నాథంను గాలించి పట్టుకున్నారు. అదే రోజు జగన్నాథం కిడ్నాప్‌కు గురయ్యాడని కుటుంబ సభ్యులు చిత్తూరు జిల్లా డి-నెల్లూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది. అయితే బాధితులు జగన్నాథాన్ని కారులో ముసునూరు తీసుకువస్తున్న క్రమంలో మంగళవారం తెల్లవారుజామున కాట్రేనిపాడు శివారులో అతను మలవిసర్జన చేయాలని దిగి పారిపోయాడు. జగన్నాథం కోసం బాధితులు వెతుకుతుండగా ఒక పామాయిల్‌తోటలో విగతజీవిగా పడి ఉండటంతో నూజివీడు ప్రభుత్వ ఆసుపత్రి తీసుకువెళ్ళగా అతను మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. దీంతో నూజివీడు రూరల్ సీఐ కొప్పిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో 12 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ చిరంజీవి తెలిపారు. అయితే డి-నెల్లూరులో కిడ్నాప్ కేసు నమోదు కావడంతో చిత్తూరు పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారని, వారికి సహకారం అందిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. బుధవారం జగన్నాథం మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించినట్లు ఆయన చెప్పారు.

భార్య వేధింపులు

మనస్థాపంతో భర్త ఆత్మహత్య

దెందులూరు, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): భార్య కాపురం రాక పోగా వేధింపుల కేసులు పెట్టిందని భర్త ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకుని మృతి చెందాడు. స్థానికులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం దెందులూరు మండలం కొవ్వలి గ్రామానికి చెందిన మదాసు సాయి (30)కు హనుమాన్ జంక్షన్‌కు చెందిన మహిళతో వివాహం అయింది. మనస్పర్థలు రావడంతో ఆమె వారి పుట్టింటి దగ్గర ఉంటున్నది. సాయి కొవ్వలిలో తన తల్లిదండ్రుల వద్ద ఉంటున్నాడు. మళ్లీ పెద్దలు పిలిచి కొవ్వలిలో కలిసి ఉండమనడంతో కొన్నిరోజులు కలిసి ఉన్నారు. మళ్లీ గొడవలు కావడంతో ఆమె తన పుట్టింటికి వెళ్లి భర్త తనను వేధిస్తున్నాడని పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో మనస్థాపానికి గురై కొవ్వలిలో తన తల్లిదండ్రుల ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకున్నాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్సపొందుతూ వ్యక్తి మృతి

భీమడోలు, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి) : అనారోగ్య కారణాలతో తీవ్ర మనస్థాపానికి గురైన వ్యక్తి పురుగు మందుతాగి ఆత్మహత్య చేసుకున్నాడు. భీమడోలు మండలం పాతఅంబర్‌పేట గ్రామానికి చెందిన గాలి మహంకాళి (50) సంవత్సరకాలంగా పక్షవాతానికి గురై చికిత్స చేయించుకుంటున్నాడు. ఇతనికి మద్యం తాగే అలవాటు ఉందని ఈనెల 21వ తేదీన సాయంత్రం గడ్డిమందుతాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. గమనించి కుటుంబ సభ్యులు ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ 22వ తేదీన మృతి చెందినట్లు భీమడోలు పోలీసులు తెలిపారు. మృతుడి భార్య సిరివేణి ఇచ్చిన ఫిర్యాదుపై భీమడోలు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చెరువులో పడి వృద్ధుడి మృతి

పెదవేగి, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): బహిర్భూమికి వెళ్ళిన వృద్ధుడు ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందాడు. పెదవేగి ఎస్ఐ కె.రామకృష్ణ తెలిపిన వివరాలు ప్రకారం.. మండలంలోని న్యాయంపల్లికి చెందిన చొప్పెల్లి గంగరాజు (75) బుధవారం తెల్లవారుజామున బహిర్భూమికి గ్రామం సమీపంలోని లింగమ్మకుంట చెరువు దగ్గరకు వెళ్ళాడు. మధ్యాహ్నానికి లింగమ్మకుంట చెరువులో తేలుతున్న మృతదేహాన్ని గమనించిన గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించామని, కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

వైద్యుడికి రూ.72 లక్షల టోకరా

భీమవరం క్రైం, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి) : సైబర్ పోలీసులమని, బ్యాంకు ఖాతా వివరాలు చెప్పించుకుని భీమవరం పట్టణానికి చెందిన ఓ వైద్యుడ్ని బురిడీ కొట్టించిన వైనం ఇది. ముంబైకి బాధితుడి పేరున కొరియర్ వెళ్ళినట్లు, అందులో ఐదు పాస్‌పోర్టులు, ఏటీయం కార్డులు, డ్రగ్స్ ఉన్నాయంటూ అక్కడి సైబర్ పోలీస్‌లు గుర్తించినట్లు ఓ కొరియర్ సంస్థ పేరుతో సమాచారం వచ్చింది. ఈ విషయమై అధికారులు అప్రమత్తమై మీ వివరాలు అడుగుతున్నారంటూ సదరు బాధితుడికి ఫోన్ ద్వారా కోరారు. సైబర్ అధికారులమంటూ వరుసగా ఒకరి తరువాత మరొకరు ఫోన్‌లు చేస్తూ మీ బ్యాంక్ ఖాతా వివరాలు చెప్పమన్నారు. అధికారులే అని నమ్మిన బాధితుడు ఖాతా నెంబర్ చెప్పాడు. బ్యాంక్ ఖాతాలో ఉన్న మొత్తం రూ.72 లక్షలు మీదేనా అంటూ ప్రశ్నించి ఓ ఖాతా నెంబరు చెప్పి దాంట్లోకి వెయ్యాలన్నారు. ఎందుకని అడగ్గా ఆ ఖాతా మీదోకాదో పరిశీలించాక తిరిగి వేస్తామన్నారు. అలా చేసిన తరువాత ఎంతకీ నగదు మళ్లీ జమ చేయకపోవడంతో మోసపోయానని గుర్తించి పోలీసులను ఆశ్రయించాడు. దీనిపై బాధితుడి నుంచి వివరాలు నమోదు చేస్తున్నామని సీఐ జి.కాళీచరణ్ తెలిపారు.

నర్సుల సంఘ అధ్యక్షురాలిగా అనూష



అనూషాకు ఎన్నిక పత్రాన్ని అందిస్తున్న ఎన్నికల అధికారి త్రినాథ్

ఏలూరు క్రైం, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో ఉన్న ప్రభుత్వ నర్సుల అసోసియేషన్ ఎన్నికలను బుధవారం ఎన్నికల అధికారి అయిన డివిజనల్ కోపరేటివ్ అధికారి టి.త్రినాథ్ ఏలూరు ప్రభుత్వాసుపత్రి ఆవరణలో నిర్వహించారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో 224 మంది ప్రభుత్వ నర్సులు ఓటు హక్కు కలిగి ఉన్నారు. 264 ఓట్లు ఉండగా 224 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షులుగా దంపనబోయిన అనూష 119 ఓట్లతో గెలుపొందారు. ఉపాధ్యక్షురాలిగా మొగపర్తి దయానతమ్మ 118 ఓట్లు, కార్యదర్శిగా మార్లపూడి లీలారాణి 123, ట్రెజరర్‌గా తరగటూరి సామ్రాజ్యం, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా నల్లమిల్లి బేబిఉమ, రాయల కన్యాకుమారి, దాసి మాధవి ఎన్నికైనట్లుగా ఎన్నికల అధికారి ప్రకటించారు.

సినీ హీరో అభిమానుల ఘర్షణ

భీమవరం క్రైం, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో ఒక సినిమా హీరో అభిమానులు రెండుగా చీలిపోయి తగదాలు పడ్డారు. ఆదిపత్యపోరులో ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం ఆ హీరో పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం రాత్రి యువత బైక్ ర్యాలీ పెట్టి పట్టణంలో తిరిగారు. అడ్డవంతెన సమీపంలో రెండు వర్గాలు ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నట్లు చెబుతున్నారు. బుధవారం ఉదయం కూడా స్థానిక కుముదవల్లి రోడ్డులో కూడా ఇరువర్గాలకు చెందిన కొందరు ఘర్షణ పడినట్లు చెబుతున్నారు.

కంటి చూపును కబళించే గ్లకోమా

తాడేపల్లిగూడెం అర్బన్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి) : గ్లకోమా కంటి చూపును క్రమేమి కబళించి శాశ్వత అంధత్వానికి గురి చేస్తుందని శంకర్ కంటి ఆసుపత్రి సీక్యూబ అండ్ రీసెర్చ్ డెరెక్టర్ డాక్టర్ టీ.రవీంద్ర అన్నారు. ఏపీనిట్ ప్రాంగణాన్ని బుధవారం ఆసుపత్రి నిర్వాహకులు సందర్శించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో రవీంద్ర మాట్లాడుతూ గ్లకోమా వ్యాధి అత్యంత ప్రమాదకరమైందన్నారు. గ్లకోమాను మొదటి దశలో గుర్తిస్తే చికిత్స ద్వారా నివారించవచ్చునన్నారు.

దరఖాస్తు గడువు పెంపు

ఏలూరు అర్బన్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి) : భీమడోలులోని సీబీసీఎన్‌సీ ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాలలో ఖాళీగా వున్న ఎస్జీటీ ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీకి అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించే గడువును ఈ నెల 28వరకు పొడిగించినట్లు డీఈవో అబ్రహం ఓ ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థులు అన్ని ధ్రువీకరణ పత్రాలను జతచేసి దరఖాస్తులను స్కూలు కరస్పాండెంట్‌కు వ్యక్తిగతంగా గాని, లేదా ఆన్‌లైన్‌లో సీఎస్ఈ.ఏపీ వెబ్‌సైట్ ద్వారా గాని సమర్పించాలని కోరారు.

పెనుగొండ - పెరవలి రహదారి మూసివేత

ఇరగవరం, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి) : ఐతంపూడి, ఏలేటిపాడు గ్రామాల్లో రోడ్డు నిర్మాణం పనుల్లో భాగంగా ఈనెల 25 నుంచి నవంబర్ 12వ తేదీ వరకు పెనుగొండ- పెరవలి మధ్య రహదారిపై రాకపోకలు నిలిపివేస్తున్నట్లు ఆర్ అండ్ బి ఏఈఈ ప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈవో అవినీతిపై ఆర్జేసీకి ఫిర్యాదు

అత్తిలి, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): బల్లిపాడు శ్రీమదన గోపాలస్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి హరిగోపీనాథ్‌పై వచ్చిన అవినీతి ఆరోపణలపై దేవదాయశాఖ రీజనల్ జాయింట్ కమిషనర్ సుబ్బారావు బుధవారం గ్రామస్తుల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. దేవస్థానం నిధులను ఈవో నిబంధనలకు విరుద్ధంగా దేవస్థానం ఖాతా నుంచి విత్‌డ్రా చేసుకుని ఇక్కడ నుంచి బదిలీపై వెళుతున్న సందర్భంలో ఈనెల 4వ తేదీన గ్రామస్తులు ఆందోళన చేసి, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో దేవదాయశాఖ ఆర్‌జేసీ సుబ్బారావు ఆలయానికి చేరుకుని గ్రామస్తుల నుంచి రాతపూర్వకంగా ఫిర్యాదులను స్వీకరించారు. ఈ ఏడాది స్వామి వారి కల్యాణోత్సవాల సమయంలో అనివార్యకారణాల వల్ల నిలిచిపోయిన సాంస్కృతిక, వినోద కార్యక్రమాలకు కూడా ఈవో హరిగోపీనాథ్ బిల్లులు చెల్లించినట్లు నగదు డ్రా చేయడం, స్వామి వారి సామాజిక కల్యాణ మండపంలో ప్రజలు నిర్వహించుకునే శుభకార్యక్రమాల నిమిత్తం చెల్లించే అద్దెను రికార్డుల్లో నమోదు చేయకుండా ఈవో సొంతంగా వాడుకున్నారని గ్రామస్తులు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఏడాది శ్రీస్వామి వారి కల్యాణోత్సవ సమయంలో అన్నదాన కార్యక్రమానికి దాతలు అందించిన విరాళాలకు రశీదులు ఇవ్వలేదని, శ్రీస్వామి వారి దేవస్థానానికి చెందిన 136 ఎకరాల వ్యవసాయ భూములను కౌలుకు చేస్తున్న రైతులు కౌలు శిస్తును ఆలయ అధికారికి చెల్లించినప్పటికీ కొంత మందికి రశీదులు ఇవ్వలేదని రైతులు ఫిర్యాదులో పేర్కొన్నారు. అలాగే మరికొన్ని ఫిర్యాదులు కూడా చేశారు.

భీమవరంలో విచారణ

భీమవరం టౌన్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి) : గునుపూడిలోని సోమేశ్వర, జనార్దనస్వామి ఆలయంలో పనిచేస్తున్న ఒక ఉద్యోగిపై వచ్చిన ఫిర్యాదు మేరకు బుధవారం దేవదాయ ధర్మదాయశాఖ రీజనల్ జాయింట్ కమిషనర్ కె.సుబ్బారావు విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేవస్థానంలో పనిచేస్తున్న అమర్ అనే వ్యక్తి అనధికారికంగా విధులు నిర్వహించాడని, తదితర ఆరోపణలతో కమిషనర్‌కు ఫిర్యాదులు చేశారని వివరించారు. దీనిపై విచారణలో భాగంగా కొంత మంది వ్యతిరేకంగాను, మరి కొంతమంది అనుకూలంగా ఫిర్యాదుల అందించారని తెలిపారు. ఉద్యోగిపై ఫిర్యాదులకు సంబంధించి ఆధారాలు ఇచ్చేందుకు గడువు అడిగారని తెలిపారు. విచారణ పూర్తిచేసి నివేదికను త్వర్లో కమిషనర్‌కు అందిస్తామన్నారు.

విద్యుదాఘాతంతో కార్మికుడి మృతి

ఏలూరు క్రైం, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి) : తాపీ పనికి వెళ్ళిన ఒక కార్మికుడికి ప్రమాదవశాత్తు విద్యుత్ వైరు తగలడంతో షాక్‌నకు గురై మృత్యువాత పడ్డాడు. ఏలూరులోని లంబాడీ కాలనీకి చెందిన భుక్యారాఘవ (30)కి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. తాపీ పనులకు వెళ్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. బుధవారం ఏలూరు సత్యనారాయణపేటలోని గంగానమ్మ గుడి ప్రాంతంలో ఒక ఇంటి నిర్మాణ పనికి రాఘవయ్య వెళ్ళాడు. మధ్యాహ్నం రెండు గంటల సమయంలో పక్కనే ఉన్న విద్యుత్ వైరు ఒకటి ప్రమాదవశాత్తు అతనికి తగలడంతో షాక్‌నకు గురయ్యాడు. అతనిని మిగిలిన కార్మికులు వెంటనే ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తీసుకురాగా అప్పటికే మృతి చెందాడని నిర్ధారించారు.

గల్ఫ్ మోసగాడి అరెస్టు

ఏలూరు క్రైం, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి) : ఆర్థిక ఇబ్బందులు ఉన్న అమాయక వ్యక్తులను గల్ఫ్‌దేశాల్లో పనులు ఇప్పిస్తానని మోసగించి టూరిస్టు వీసాలపై పంపిస్తూ మోసగిస్తున్న ఒక వ్యక్తిని ఏలూరు వన్‌టౌన్ పోలీసులు అరెస్టు చేశారని ఏలూరు డీఎస్పీ డి.శ్రావణ్‌కుమార్ చెప్పారు. బుధవారం సాయంత్రం ఏలూరు డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ ఈ కేసు వివరాలను వెల్లడించారు. ఏలూరు బావిశెట్టివారిపేటకు చెందిన బైలపాటి దుర్గా ప్రసాద్ కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో ఉన్నది. అతని భార్య నాగమ్మను పశ్చిమ గోదావరి జిల్లా కాళ్ళ మండలం బొండాడ గ్రామానికి చెందిన దుండిజాన్ (55) ఓమాన్ దేశంలో ఉండే పాలడుగు ప్రసాద్‌ల ద్వారా ఒమాన్ దేశం వెళ్ళింది. నాగమ్మను వర్కింగ్ వీసాపై కాకుండా టూరిస్టు వీసాపై 2023 ఫిబ్రవరి నెలలో పంపించారు. నాగమ్మను అక్కడ పోలీసులు అరెస్టు చేశారు. ఈ విషయం తెలిసిన ఆమె భర్త ఏలూరు వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు బుధవారం ఏలూరు కెనాల్‌రోడ్డులో అనుమానాస్పదంగా తిరుగుతున్న దుండిజాన్‌ను అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని, విదేశాలు వెళ్ళాలనే ఆశ ఉన్న వారికి వలవేసి గల్ఫ్ దేశాల్లో పనులు ఇప్పిస్తానని మోసగిస్తున్నాడని చెప్పారు.

విద్యార్థిని చితకబాదిన ఉపాధ్యాయుడు



టి.నరసాపురం, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి):రెండో తరగతి విద్యార్థిని ఉపాధ్యాయుడు చితకబాదిన సంఘటన సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. వివరాల్లోకి వెళితే మండలంలోని వెలగపాడు ప్రభుత్వ పాఠశాలలో రెండో తరగతి చదివే విద్యార్థి మరో విద్యార్థి ఇద్దరూ కర్రలతో కొట్టుకుంటూ గొడవ పడుతుండగా ఉపాధ్యాయుడు టంగుటూరి రామాంజిబాబు ఇరువురిని కొట్టగా భువనేశ్వరకుమార్ అనే బాలుడికి దెబ్బలు బాగా తగిలాయి. అతని శరీరంపై కొట్టిన గాయాలు ఉండటంతో బాలుడిని ఫొటోతో విషయం సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీనితో సంఘటనపై విచారణ చేయాలని ఎంఈవో రామ్మూర్తిని ఉన్నతాధికారులు ఆదేశించారు. పాఠశాలకు ఎంఈవో వెళ్ళి విద్యార్థి తల్లిదండ్రులు, పెద్దలు, ఉపాధ్యాయుల సమక్షంలో విచారించారు. అయితే ఉపాధ్యాయుడు క్షమాపణ చెప్పారని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకుంటానని అతడు చెప్పినట్లు ఎంఈవో రామ్మూర్తి తెలిపారు. ఈ ఘటన జరిగిన అనంతరం ముందుగానే గ్రామపెద్దలు రాజీ కుదిర్చారని అందుకే ఎవరూ ఫిర్యాదు చేయలేదని స్థానికులు అంటున్నారు.

బాలిక అదృశ్యం

అత్తిలి, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి) : పాలి గ్రామానికి చెందిన మట్టపర్తి లక్ష్మీతులసి భర్తతో గొడవలు కారణంగా తన ఇద్దరు కుమార్తెలతో పుట్టింటి వద్దనే ఉంటోంది. చిన్న కుమార్తె పాలి గ్రామంలో జడ్పీ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతోంది. బుధవారం ఉదయం స్కూల్‌కి అని చెప్పి ఇంటి నుంచి బాలిక బయలుదేరి వెళ్ళిందన్నారు. అయితే బాలిక స్కూల్‌కు వెళ్ళలేదు. బాలిక కోసం చుట్టు పక్కల ప్రాంతాలలో వెతికినప్పటికీ ఆచూకీ లభించకపోవడంతో బాలిక తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ ప్రేమరాజు చెప్పారు.

ఈ వంతెనలపై సాగేదెలా..

▸▸ శిథిలమై ప్రమాదకరంగా వంతెనలు ▸▸ భయం భయంగా రాకపోకలు

ఏళ్ల తరబడి అభివృద్ధికి నోచుకోని వంతెనలు నేడు శిథిలావస్థకు చేరాయి. మరో దారి లేక శిథిలమైన వంతెనల పైనే రాకపోకలు సాగించాల్సిన దుస్థితి. ఇటుగా రాకపోకలు సాగించాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బిక్కుబిక్కుమంటూ ప్రయాణికులు వెళుతున్నారు. వర్షాకాలంలో ఈ వంతెనలపై ప్రయాణించాలంటే ప్రాణాలపై ఆశలు వదులుకోవాల్సిందే.



బండివారిగూడెం, మేకలవాగు వద్ద శిథిలమైన కల్వర్టు



మక్కినవారిగూడెం వద్ద జమ్మివాగు పై కోతకు గురైన రోడ్డు



కొల్లివారిగూడెం వద్ద జమ్మివాగు వంతెన వద్ద రైతులు ఏర్పాటు చేసుకున్న ఇసుక బస్తాలు

టి.నరసాపురం, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు ప్రధాన రహదారుల్లో వాగులపై ఉన్న పైప్ కల్వర్టులు శిథిలావస్థకు చేరాయి. దాదాపు 40 నుంచి 50 ఏళ్ల క్రితం నిర్మించడంతో ప్రమాదకరంగా మారాయి. ప్రధానంగా టి.నరసాపురం, మక్కినవారిగూడెం గ్రామాల మధ్య ఉన్న జమ్మికాలువపై ఉన్న పైప్‌కల్వర్టు శిథిలమైంది. మక్కినవారిగూడెం, యర్రగుంటపల్లి గ్రామాల మధ్య కొల్లివారిగూడెం సమీపంలో జమ్మివాగుపై ఉన్న పైప్‌కల్వర్టు ఏటా వరద కోతకు గురవుతూనే ఉంది. ప్రతిసారి స్థానికులు ఇసుక బస్తాలు వేసుకుని రహదారిని పునరుద్ధరించుకుంటూ ఉన్నారు. గంగినీడుపాలెం, బండివారిగూడెం గ్రామాల మధ్య ముగ్గురాళ్ళవాగుపై పైప్ కల్వర్టు దెబ్బతింది. బండివారిగూడెం, అప్పలరాజుగూడెం గ్రామాల మధ్య మేకలవాగుపై ఉన్న వంతెన శిథిలావస్థకు చేరింది. ఆయా పైప్ కల్వర్టులు ప్రతి ఏటా వర్షాకాలంలో కోతకు గురికావడం, రోడ్లకు గండిపడడంతో ఆయా రహదారుల్లో రాకపోకలు నిలిచిపోతూ ఉన్నాయి. ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే ఈ రోడ్ల వెంట జంగారెడ్డిగూడెంలో ఉన్న నవభారత్ ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీకి ట్రాక్టర్లతో, లారీలతో పామాయిల్ లోడ్‌లను, తాడు వాయిలో ఉన్న ఆంధ్రా సదస్సుకు చెరుకు పంట ను రైతులు తరలిస్తుంటారు. శిథిలావస్థకు చేరిన కల్వర్టుల వద్ద తరచూ లారీలు, ట్రాక్టర్లు బోల్తా పడుతూనే ఉంటాయి. కల్వర్టులకు పైన రెండు వైపుల సపోర్ట్ పిల్లర్లు లేవు. ఈ కారణంగా కొన్నిచోట్ల వర్షాకాలంలో వరద ఉధృ తంగా ఉండటంతో వాగులు ప్రవహించే సమ యంలో కాలువలు దాటే వ్యక్తులు వాగులో కొట్టుకుపోయి మృత్యువాత పడిన సంఘటనలూ ఉన్నాయి. లోగడ అప్పల రాజుగూడెం, మధ్యాహ్న పువారిగూడెం గ్రామాల మధ్య యర్రకాలువకు వంతెన లేకపోవడంతో స్థానిక రైతులు వారి సొంత ఖర్చుతో నిర్మించు కున్న పైపు వంతెనపై ఉధృతంగా ప్రవహిస్తున్న వరదకు సైడ్ పిల్లర్లు లేకపోవడంతో ఓ వ్యక్తి వరద ఉధ్రతికి కొట్టుకుపోయి ప్రాణాలు కోల్పోయాడు. అయినప్పటికి అధికారులు ఈ కాలువలపై ప్రత్యేక దృష్టి ఇప్పటివరకు సారించలేదు. ప్రస్తుతం ఆయా కాలువలపై శాశ్వత ప్రాతిపదికన పైప్ కల్వర్టులు పటిష్టంగా నిర్మించి రహదారుల్లో ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రాణాల మీద ఆశలు వదులుకోవాల్సిందే



రైతులు తమ పంట ఉత్పత్తులను పైప్ కల్వర్టులపై నుంచే లారీలు, ట్రాక్టర్ల ద్వారా తర లిస్తుంటారు. ఈ వంతెనలు ప్రమాదకరంగా ఉండడంతో తీవ్ర ఆందోళన చెందుతున్నారు. వర్షాకాలంలో ఇటుగా ప్రయాణం చేయాలంటే ప్రాణాల మీద ఆశలు వదులుకోవాల్సిందే. తక్ష ణమే కల్వర్టులను నిర్మిం చి ఇబ్బంది లేకుండా చూడాలి. **- అనుమోలు మురళి, సీపీఎం మండల నాయకుడు**

టిడ్కో చైర్మన్‌ను కలిసిన జనసేన నాయకులు



ఏలూరు రూరల్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): టిడ్కో చైర్మన్‌గా విజయవాడలో బాధ్యతలు స్వీకరించిన వేములపాటి అజయ్‌కుమార్‌ను బుధవారం ఏలూరు జనసేన నాయకుడు నారా శేష మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించి అభినందించారు. సందీప్, ప్రసాద్, నాగేశ్వర రావు, పాపారావు, నాని తదితరులు ఉన్నారు.

రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే చింతమనేని

దెందులూరు, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): శ్రీరామవరం, కొవ్వలిలో రూ.15 లక్షలతో దళితవాడలో నూతనంగా నిర్మించనున్న అంతర్గత రోడ్లకు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ బుధవారం శంకుస్థాపన చేశారు. అనంతరం భూరీస ర్వే గ్రామసభలో చింతమనేని మా ట్లాడారు. తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు ఎం.నానిబాబు, మండల టీడీపీ అధ్యక్షుడు ఎం.మిల్లు బాబు, సర్పంచ్ టి.యేసమ్మ ఎంపీటీసీ శేషారత్నం, క్లస్టర్ ఇంచార్జీ జి.కొండయ్య చౌదరి, ఇ.వెంకటేశ్వరావు, మండల పార్టీ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ, ఎంపీడీవో శ్రీదేవి, తహసీ ల్దార్ సుమతి, పాల్గొన్నారు.

అయోడిన్ ఉప్పుతో మేలు

ఏలూరు అర్బన్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): అయోడిన్ ఉప్పు వాడకంతో థైరాయిడ్ సమస్యలు రావని, పిల్లల మెదడు చురుకుగా పని చేస్తుందని డీఎంహెచ్‌వో డాక్టర్ శర్మిష్ట తెలిపారు. అయోడిన్ లోప నివారణ కరప త్రాలను బుధవారం విడుదల చేసిన అనంతరం ఆమె మాట్లాడుతూ పిల్లల ఎదుగుదలకు, చురుకుదనానికి అయోడైజ్డ్ ఉప్పు విని యోగించాలని సూచించారు. గర్భిణులు ఈ ఉప్పు వాడితే పుట్టే పిల్లలు చురుకుగా, బుద్ధి మాంద్యత లేకుండా జన్మించేందుకు అవకాశం ఉందన్నారు. డీఎంహెచ్‌వో కార్యాలయ ఇన్‌చార్జి ఏవో డాక్టర్ చక్రధర్ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం



ద్వారకాతిరుమల, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): చంద్రబాబు నాయకత్వంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలనను తిరిగి గాడిలో పెడుతున్నామని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రావు అన్నారు. రామసింగవరం, జి కొత్తపల్లి, మద్దులగూడెం, సీహెచ్ పోతేపల్లి, కోడిగూడెం, కొమ్మర, రాళ్లకుంట, దొరసాని పాడు, గుండుగొలనుకుంట, వెంకటకృష్ణాపురం తదితర గ్రామాల్లో జరిగిన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు జరిపారు. ద్వారకాతిరుమల లో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని చెప్పారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు తన్మయి



జంగారెడ్డిగూడెం, అక్టోబరు 23 : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో భీమవరంలో జరిగిన జిల్లా స్థాయి చదరంగం పోటీలలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థిని ఎం.తన్మయి అండర్-17 విభాగంలో గెలుపొంది రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఛైర్మెన్ ఎం.చైతన్య తెలిపారు.

నేత్రపర్వంగా.. శివకల్యాణం

ద్వారకాతిరుమల, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): క్షేత్రపాలకునిగా విరాజిల్లుతోన్న శివదేవుని ఆలయంలో స్వామివారి కల్యాణం బుధవారం నేత్రపర్వంగా జరిగింది. ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకుని లోకకల్యాణార్థం జరిగిన ఈ కల్యాణతంతు భక్తులను అలరించింది.

'ఉల్లాస్'పై అవగాహన

ఏలూరు రూరల్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): నిరక్షరాశులను అక్షరాశ్యులుగా తీర్చిదిద్దందుకు ప్రవేశపెట్టిన ఉల్లాస్ పథకాన్ని క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలు చేయాలని, ఏలూరు ఎంపీడీవో శ్రీలత అన్నారు. ఏలూరు మండల పరిషత్ కార్యాలయంలో ఉల్లాస్ కార్యక్రమం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రాథమిక అక్షరాశ్యత, ఆర్థిక అక్షరాశ్యత, డిజిటల్, ఆరోగ్యసంరక్షణ, అవగా హన, కుటుంబ సంక్షేమంతో పాటు తదితర జీవన నైపుణ్యాలతో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దటం ఉల్లాస్ పథకం లక్ష్యం అన్నారు. గ్రామాల్లో నిరక్షరాశులను గుర్తించి ఉల్లాస్ యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. నిరక్షరాశులకు బోధించేందుకు ఆసక్తి ఉన్న స్వచ్ఛంద టీచర్‌ను గుర్తించాలని కోరారు. డీఆర్‌డీఏ, చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

పేదలకి ఖరీదైన వైద్యం అందిస్తాం



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే చంటి

ఏలూరు టూ టౌన్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): పేదలందరికీ ఖరీదైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య(చంటి) అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం సహాయ నిధి చెక్కులు అందజేశారు. జి.శ్రీలక్ష్మికి రూ.75 వేలు, కె.దేవేంద్రరావుకు రూ.లక్షా 28 వేలు, ఎం.రాణికి రూ.62 వేల చెక్కులు అందజేశారు. టీడీపీ నగర అధ్యక్షులు శివప్రసాద్, కార్పొరేటర్ కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అయ్యప్పస్వాములకు నిత్య భిక్ష

ఏలూరు కార్పొరేషన్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): అగ్రహారంలోని రామకోటి ప్రాంగణంలో అన్నపూర్ణ సహిత హరిహరపుత్ర అయ్యప్ప స్వామి అన్నదాన సమాజం నిత్య భిక్షా కార్యక్ర మాన్ని ఎమ్మెల్యే చంటి, సమాజం అధ్యక్షులు కె.మదువెంకట్రావు, జనసేన జిల్లా అధికార ప్రతినిధి రెడ్డిఅప్పలనాయుడు ప్రారంభించారు. అన్నదాన సమాజం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ప్రకృతి సాగుతోనే ప్రజలకు ఆరోగ్యం



లింగపాలెంలో రైతులకు అవగాహన కల్పిస్తున్న నాగేంద్రబాబు

లింగపాలెం, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): ప్రకృతి సాగుతోనే ఆరోగ్యం కలుగుతుందని, ప్రకృతి వ్యవసాయంతో లాభసాటి దిగుబడులను సాధించవచ్చని, ఏలూరు యేరువాక కేంద్రం శాస్త్రవేత్త ఎన్.నాగేంద్రబాబు అన్నారు. బోగోలు, యడవల్లిలో బుధవారం పొలంపిలుస్తోంది కార్య క్రమం నిర్వహించారు. రైతులకు సార్వా, దాళ్వాలో సాగుచే యాల్సిన వరిరకాలు, వరి పంటలో తెగుళ్ల వాటి యాజమాన్య పద్ధతులు గురించి రైతులకు అవగాహన కల్పించారు. ధాన్యం కొనుగోలు సమయంలో కాటా ప్రమాణాల గురించి రైతులకు వివరించారు. ఏవో మురళీ కృష్ణ, గ్రామ వ్యవసాయ సంచాలకులు దుర్గా రావు, రెవెన్యూ అధికారి ఎస్.ప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

● పెదవేగి : ప్రకృతి సాగు పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని పట్టు పరిశ్రమ శాఖ ఉప సంచాలకులు వాణి అన్నారు. విజయరాయిలో నిర్వహించిన పొలం పిలుస్తోందిలో ఆమె మాట్లాడుతూ రైతులు ప్రకృతి సాగు మేలన్నారు. సెరీకల్చర్ సాగుతో రైతులు మెరుగైన ఆదాయం పొందే వీలుందని, ఆసక్తి కలిగిన రైతులు సెరీకల్చర్ సాగును చేపడితే రాయితీలు అంది స్తామని ఆమె పేర్కొన్నారు. ఏవో ఎం.ప్రియాంక, హెచ్‌వో కె.రత్నమాల, పశు వైద్యాధికారిణి డాక్టర్ సాహిత్య, ఏఈవోలు బషీర్, సరేష్, రైతులు పాల్గొన్నారు.

పోలవరం నిర్వాసితుల ధర్నా



ఐటీడీఏ వద్ద ధర్నా చేస్తున్న నిర్వాసితులు, నాయకులు

బుట్టాయగూడెం, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి) : పోలవరం ముంపు ప్రాంతాల నిర్వాసితుల సమస్యలు పరిష్కారించాలని కోరుతూ బుధవారం ఆదివాసీ భారత మహాసభ ఆధ్వర్యంలో గిరిజన నిర్వాసితులు కేఆర్ పురం ఐటీడీఏ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. సీపీఐ ఎంఎల్ రెడ్ స్టార్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జె.వెంకటేశ్వరావు మాట్లాడుతూ ఆదివాసీ భారత మహాసభ నాయకులు నిర్వాసిత కాలనీల్లో పర్యటించి సమస్యలడిగి తెలుసుకుని నివేదిక తయారు చేయడం అభినందనీయమన్నారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం 18 ఏళ్లు నిండిన యువతకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిర్వాసితుల కాలనీల్లో మౌలిక సదుపాయలు విద్య, వైద్యం, ఉపాధి, రవాణా, మంచినీటి సదుపాయలు కల్పించాలని, శ్మశాన వాటికలను ఏర్పాటు చేయాలన్నారు. ఏఐకేఎస్ అధ్యక్ష, కార్యదర్శులు డి.రంగనాథం, షేక్ మహమ్మద్ బాష, ఆదివాసీ భారత మహాసభ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎం.రామిరెడ్డి, ఎం.రామన్న, కె.సుందర్రావు, రాంగోపాల్‌రెడ్డి, కృష్ణారెడ్డి, మహమ్మద్ సలీమా ధర్నాలో పాల్గొని సంఘీభావం తెలిపారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఊపీవో పీవీఎస్ నాయుడికి అందజేశారు.

జీతాలు లేక ఇబ్బందులు పడుతున్నారు



జంగారెడ్డిగూడెం ఏరియా ఆస్పత్రి వద్ద కార్మికుల నిరసన

జంగారెడ్డిగూడెం,అక్టోబరు 23 : ఏరియా ఆస్పత్రి పారిశుధ్య కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని సీపీఐ మండల కార్యదర్శి జేవీ రమణరాజు డిమాండ్ చేశారు. కార్మికులు చేస్తున్న నిరసన కార్యక్రమం బుధవారంతో నాలుగో రోజుకు చేరుకుంది. కార్మికులకు జీతాలు లేక ఇబ్బందులు పడుతున్నారని నిరసనలు వ్యక్త పరుస్తున్నా పట్టించుకునే నాధుడే కరువ య్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి కార్మి కుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఏఐటీయుసీ మండల కార్యదర్శి కె.వసంతరావు, నాయకులు జి.బాలయేసు వి.రాజు, బి.సంజయ్, పాల్గొన్నారు.

● చింతలపూడి : స్థానిక ఏరియా ఆస్పత్రి వద్ద పారిశుధ్య కార్మికుల దీక్షలు కొనసాగుతున్నాయి. నాలుగో రోజుకు చేరిన ఈ దీక్షలో నల్ల బ్యాడ్జీలు ధరించి కార్మికులు నిరసన తెలిపారు. ఏఐటీయుసీ జిల్లా నాయకుడు టి.బాబు మాట్లాడుతూ ఐదు నెలల పెండింగ్ జీతాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దీక్షకు రైతు సంఘం మండల అధ్యక్షుడు ఎస్‌కే కాలేష మద్ద తు తెలిపారు.

● ఏలూరు క్రైం : జీతాలు, పీఎఫ్ చెల్లించాలని కోరుతూ ఏలూరు ప్రభుత్వాస్పత్రి పారిశుధ్య కార్మికులు గంట పాటు విధులను బహిష్కరించి ఆస్పత్రి ఎదుట ధర్నా చేశారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ నెల 31వ తేదీ లోపు జీతాలు చెల్లించకపోతే నవంబర్ 1వ తేదీ నుంచి నిరవధిక సమ్మె చేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పి విజయ, వినోద్, కరీమా, నరేష్, కల్యాణ్, పలువురు పాల్గొన్నారు.

ఓటు హక్కు మన ఆయుధం



మాట్లాడుతున్న సొంగా రోషన్‌కుమార్

లింగపాలెం, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): ఓటు హక్కు మన ఆయుధమని, సమర్థుడైన నేతను ఎన్నుకుంటేనే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందని చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్ అన్నారు. ధర్మాజీగూడెంలోని అనన్య పాఠశాలలో బుధవారం పట్టభద్రుల ఎన్నికల అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. 2021లోపు డిగ్రీ పూర్తి అయిన ప్రతి ఒక్కరూ తమ పట్టభద్రుల ఓటును నమోదు చేయించుకోవాలని ఆయన అన్నారు. గ్రామాల్లో నాయకులు వారిని గుర్తించి ఓటు హక్కు నమోదు చేసుకునేలా వారికి అవగాహన కల్పించాలని అన్నారు. అనంతరం ఆయన నియోజకవర్గ అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. తహసీల్దార్ నజీముల్లాషా, ఎంపీడీవో కందుల వాణి, సూర్య విద్యా సంస్థల అధినేత శ్రీనివాసరావు, డి.శ్యామ్ చంద్ర శేషు, అనన్య పాఠశాలల అధినేత రాంబాబు, జి.చలప తిరావు, జి.బుజ్జియ్య, ఎం.మల్లిఖార్జునరావు, తది తరులు పాల్గొన్నారు.

బాలలను పనిలో చేర్చుకోకూడదు



అవగాహన కల్పిస్తున్న జడ్జి రత్న ప్రసాద్, అధికారులు

ఏలూరు క్రైం, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి) : బాలలను పనిలో చేర్చుకోకూడదని, బాల కార్మిక నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వా ములు కావాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.రత్నప్రసాద్ అన్నారు. జడ్జి రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో అసిస్టెంట్ లేబర్ కమిషనర్ నాగేశ్వరరావు, జిల్లా బాలల సంరక్షణ అధికారిణి కె.సూర్యచక్రవేణి, కేఎల్‌ఎస్ కో ఆర్డినేటర్ రాధాకృష్ణ బుధవారం ఏలూరులోని హోటళ్లు, వివిధ వ్యాపార సంస్థల యజమానులకు బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనపై అవగాహన కల్పించారు. 18 సంవత్సరాలలోపు బాల బాలికలను పనుల్లోకి చేర్చుకోకూడదని అలా ఎవరైనా పనిలో పెట్టుకుంటే వారి లైసెన్సు రద్దు చేసి కేసులు నమోదు చేస్తామన్నారు. ఎక్కడైనా బాల కార్మికులు ఉన్నట్లు దృష్టికి వస్తే 1098 కాని, 15100కు సమాచారం అందించాలన్నారు. డిశంబర్ 14వ తేదీన ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో జాతీయ లోక్ అదాలత్ జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని రాజీయోగ్యమైన అన్ని క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, కుటుంబ వివాద కేసులు, బ్యాంకు కేసులు పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు.

తలసేమియా చిన్నారులకు రక్త మార్పిడి

ఏలూరు క్రైం, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి) : తలసేమియా చిన్నారులు 13 మందికి ఏలూరు ప్రభుత్వా స్పత్రి ఆవరణలో ఉన్న రెడ్‌క్రాస్‌లో రక్తమార్పిడి చేసినట్లు జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ బీవీ కృష్ణారెడ్డి తెలిపారు. ఈ వ్యాధికి నివారణ లేదని తల్లిదండ్రులకు జన్యు పరీక్షల ద్వారా ప్రీ ఇన్‌ప్లాంటేషన్, జన్యు నిర్ధారణ పరీక్షల ద్వారా, ప్రజలను అవగాహన పర్చడం ద్వారా మాత్రమే నవజాత శిశువులకు తలసేమియా వ్యాధి రాకుండా ఆపగలమని అన్నారు. వ్యాధి వచ్చిన తరువాత క్రమం తప్పకుండా రక్తమార్పిడి చేయించుకోవాల్సిందేనని అన్నారు. తలసేమియా చిన్నారుల కోసం స్వచ్ఛంద దాతలు వచ్చి రక్తదానం చేయాలన్నారు. రెడ్‌క్రాస్ కార్యదర్శి కేబీ సీతారామ్, డాక్టర్ వర ప్రసాదరావు, డాక్టర్ స్పందన, పీఆర్వో కేవీ రమణ పాల్గొన్నారు.

భూ సమస్యలు పరిష్కరించటమే లక్ష్యం

లింగపాలెం, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): రైతుల భూసమస్యలను త్వరగా పరిష్కరించటమే గ్రామసభ లక్ష్యమని, రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ నజీముల్లాషా అన్నారు. మటంగూడెంలో రీసర్వేపై బుధవారం గ్రామ సభలు నిర్వహించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా భూమిని కొలిపించి సమస్య పరిష్కరిస్తామన్నారు. డిప్యూటీ తహసీల్దార్ ఎన్.నాగబాబు, జాస్తి శ్రీనివాసరావు, రైతులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

● ఉంగుటూర : రావులపర్రు గ్రామసభలో ప్రజలు రైతులు జాయింట్ పొలాలను విడదీయడంతో పాటు పలు చోట్ల విస్తీర్ణంలో వ్యత్యాసాలను గుర్తించి తమకు న్యాయం చేయా లని ఇన్‌చార్జి తహసీల్దార్ పూర్ణ చంద్ర వరప్రసాద్‌కు విన్నవించారు. సర్పంచ్ భర్త పైడి రంగారావు, జనసేన నాయకుడు టి. ప్రసాద్, మండల సర్వేయర్ తదితరులు పాల్గొన్నారు.

● కామవరపుకోట : రీసర్వే పూర్తయిన మంకినపల్లిలో గ్రామసభ నిర్వహించామని, 17 ఫిర్యాదులు వచ్చాయని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ గెద్దం ఎలీషా తెలిపారు. డిప్యూటీ తహసీల్దార్ బి.సౌజన్య, సర్వేయర్ కె.లత, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పి.రామకృష్ణ, వీఆర్వో పాల్గొన్నారు.

సూపర్-6 పథకాలు అమలు చేయాలి

ఏలూరు కార్పొరేషన్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సూపర్-6 పథకాలు అమలు చేయాలంటూ బుధవారం వినూత్న కార్యక్రమాన్ని చేపట్టింది. కాంగ్రెస్ ఏలూరు జిల్లా అధ్యక్షులు రాజనాల రామ్మోహన్‌రావు, పలువురు కార్యకర్తలతో నగరంలో సూపర్-6 పథకాలు అమలు చేయాలంటూ నినదించారు. అనంతరం ఆర్టీసీ బస్టాండ్‌లో మహిళలకు ఉచిత బస్సు సౌక ర్యం కల్పించి ఇచ్చిన హామీని అమలు చేయా లంటూ సీఎంకు పోస్టుకార్డులు రాయించారు. కాంగ్రెస్ నాయకులు ఎల్.రామ్మోహన్, జి.రంగ బాబు, చంద్రశేఖర్, సుబ్రహ్మణ్యశర్మ, యోహాను, బాబూ ప్రసాద్, ఉన్నారు.

జాబ్ మేళా

ఉంగుటూరు, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): నారాయణపురం డిగ్రీ కళాశాలలో గురువారం జాబ్ మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ టీకే విశ్వేశ్వరరావు తెలిపారు.

పారదర్శకంగా ధాన్యం కొనుగోలు

భీమడోలు, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి) : ధాన్యం కొనుగోలు పారదర్శకంగా నిర్వహించాలని ఆర్డీవో ఖాజావలి సూచించారు. తహసీల్దార్ కార్యాలయంలో ఈ మేరకు రెవెన్యూ అధికారులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఎన్ని ఉన్నాయనే దానిపై ఆరా తీశారు. గోనె సంచులు ఎన్ని అవసరం అవుతాయనేదానిపై సమీక్షించారు. అలాగే గ్రామాల్లో జరుగుతున్న రీసర్వే సభల్లో వచ్చిన అర్జీలపై ఆరా తీశారు. భీమడోలు తహసీల్దార్ రమాదేవి, ఏవో ఉషారాణి, అధికారులు, సర్వేయర్లు పాల్గొన్నారు.

అనధికార మద్యం బాటిళ్లు పట్టివేత

చింతలపూడి, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి) : లింగపాలెంలో అనధికారంగా మద్యం విక్రయి స్తున్నారన్న సమాచారం మేరకు బుధవారం దాడి చేసి బుర్ర సర్వేశ్వరరావు, తాళం సత్య నారాయణ అనే ఇరువురిని అరెస్టు చేసినట్టు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ సీహెచ్. అజయ్‌కుమార్ సింగ్ తెలిపారు. వీరి నుండి 25 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసు కున్నామని, విడివిడిగా రెండు కేసులు నమో దు చేసి తదుపరి చర్యగా ఎక్సైజ్ సర్కిల్ ఇన్ స్పెక్టర్‌కు బదిలీ చేశామన్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ శ్యాంభోగేశ్వరరావ పాల్గొన్నారు.

ఇంటర్న్ షిప్‌పై అవగాహన

ఏలూరు అర్బన్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి) : వివిధ రంగాల్లో ఇంటర్న్‌షిప్ అనే అంశంపై విద్యార్థులకు బుధవారం సీఆర్‌ఆర్ కళాశాలలో అవగాహన సదస్సు జరిగింది. డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు లాంగ్ టర్మ్ ఇంటర్న్‌షిప్‌పై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని ప్రిన్సిపాల్ రామరాజు సూచించారు. భవిష్యత్ ఉపాధి మార్గాలకు సరైన ఇంటర్న్‌షిప్ ఎంపిక ఉండాలని కోరారు. ముఖ్యఅతిథిగా అమరావతి సాఫ్ట్‌వేర్ ఇన్నోవేషన్స్ సంస్థ సీఎండీ సీహెచ్.అనీల్ కుమార్ హాజరుకాగా కరస్పాండెంట్ డాక్టర్ విష్ణుమోహన్, రాము, హెచ్‌వోడీలు పాల్గొన్నారు.

జడ్పీ చైర్ పర్సన్ మామ మృతి



జి.రంగారావు (ఫైల్)

పెదపాడు, అక్టోబరు 23 : ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా జడ్పీ ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ భర్త, టీడీపీ నాయకుడు ఘంటా ప్రసాదరావు తండ్రి ఘంటా రంగారావు (78) సత్యవోలులోని స్వగృహంలో బుధవారం మృతి చెందారు. పలువురు జడ్పీ ఉన్నతాధికారులు, సిబ్బంది రాజకీయ నాయకులు రంగారావుకు నివాళులర్పించి, పద్మశ్రీ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

వేతనాలు చెల్లించాలి

ఏలూరు టూ టౌన్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): నగరపాలక సంస్థ క్లాప్ డ్రైవర్లకు జీతాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యాక్షులు సోమయ్య డిమాండ్ చేశారు. మూడు నెలలుగా జీతాలు లేక డ్రైవర్ల కుటుంబాలు ఎన్నో అవస్థలు పడుతున్నాయన్నారు. సామాన్య డ్రైవర్లు మూడు నెలలు జీతాలు లేకపోతే వాళ్ళ కుటుంబాల పరిస్థితి ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. యూనియన్ నాయకులు జాన్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

మినీ గోకులంతో మేలు

ఉంగుటూరు, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి) : మినీ గోకులం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో జీఆర్ మనోజ్ కోరారు. ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం జరిగిన మినీ గోకులం లబ్ధిదారుల సమన్వయ సమావేశానికి ఎంపీడీవో అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఉంగుటూరు మండలానికి తొలివిడతగా 65 మినీ గోకులం షెడ్లు మంజూరు అయ్యాయన్నారు. వీటి షెడ్ల నిర్మాణానికి రూ.2.30 లక్షలు ఖర్చు చేస్తామన్నారు.

రేపు విద్యుత్ సరఫరా నిలిపివేత

ఏలూరు రూరల్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి):స్థానిక వెంకన్నచెరువు సబ్‌స్టేషన్ మరమ్మతుల కారణంగా ఈ నెల 25న ఉదయం ఎనిమిది నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు కొత్తగూడెం సెంటర్, ఏడు కాలువల సెంటర్, చాటపర్రురోడ్డు, తూర్పువీధి సాయిబాబా ఆలయం, తూర్పువీధి గంగానమ్మప్రాంతం, పిల్‌హౌస్‌పేట, వీవర్స్ కాలనీ, అరుంధతిపేట, పడమరవీధి, దొంగల మండపం, కందకం రోడ్డు, శెనగపప్పు బజారు, పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.అంబేద్కర్ ఒక ప్రకటనలో తెలిపారు.

నేడు వైద్య శిబిరం

ఉంగుటూరు, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి):యర్రమిల్లిపాడులో యూపీ పాఠశాలలో విజయవాడ కామినేని ఆస్పత్రి, ఏలూరు శంకర నేత్ర, తణుకు నిమ్మగడ్డ ఆస్పత్రి వైద్యులు గురువారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు ది కమ్యూనిటీ పేరా మెడిక్స్, హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఒకప్రకటనలో తెలిపింది.

ట్రాఫిక్ రూల్స్ పాటించండి

పెదపాడు, అక్టోబరు 23 : వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పెదపాడు ఎస్సై కట్టా శారద సతీష్ తెలిపారు. పెదపాడు బస్టాండ్ సెంటర్, రామచంద్రపురం కూడళ్ల వద్ద వాహనాలను తనిఖీ చేశారు. హెల్మెట్, వాహన పత్రాలు లేనివారికి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు.

● ఏలూరు క్రైం : ద్విచక్ర వాహదారులు హెల్మెట్ ధరించాలని త్రీ టౌన్ సీఐ ఎస్ కోటేశ్వరరావు అన్నారు. సీఐ కోటేశ్వరరావు, త్రీ టౌన్ ఎస్‌ఐలు, స్పెషల్ పార్టీ సిబ్బంది కలిసి ఫైర్‌స్టేషన్ వద్ద బుధవారం రాత్రి వాహనాల తనిఖీ చేశారు. వాహన రికార్డులు లేని వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు.ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు.

వినాయకుడి గుడిలో చోరీ

ఏలూరు క్రైం, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి) : ఏలూరు మార్కెట్ యార్డు సమీపంలోని వినాయకుడి గుడిలో చోరీ జరిగిందని ఏలూరు రూరల్ పోలీసులకు ఫిర్యాదు అందడంతో కేసు నమోదు చేశారు. మంగళవారం రాత్రి యధావిధిగా గుడికి తాళాలు వేశారు. బుధవారం ఉదయం వచ్చేటప్పటికి తాళాలు పగులగొట్టి ఉన్నాయి. హుండీని అపహరించుకుపోయారు. ఆ గుడికి సంబంధించిన దుగిరాల శేషుబాబు ఏలూరు రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయ డంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆ.. సబ్ రిజిస్ట్రార్ రూటే వేరు !

- లంచం ఇస్తేనే పని.. మాజీ ప్రజా ప్రతినిధి వద్ద డిమాండ్
- లేఖర్లకు వసూళ్ళపై దిశానిర్దేశం
- రిజిస్ట్రార్‌పై గతంలోనూ ఆరోపణలు
- అవినీతికి అడ్డా పాలకొల్లు



రిజిస్ట్రార్ కార్యాలయం

పాలకొల్లు, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): పాలకొల్లు సబ్ రిజిస్ట్రార్ రూటేవేరని సర్వత్రా చర్చిం చుకుంటున్నారు. ఈ నెల 18వ తేదీన పాలకొల్లు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఎస్ఏఎస్ ఫుల్ అడిషనల్ చార్జిగా సుధారాణి బాధ్యతలు స్వీకరించారు. అయితే ఆమె ఇక్కడ డ్యూటీలో చేరినప్పటి నుంచి వివాదాస్పదంగా వ్యవహరిస్తున్నట్లు సంబంధిత కార్యాలయంలోనే గుసగుసలు వినిపించాయి. ఇదిలా ఉండగా మంగళవారం స్థానిక మాజీ ప్రజా ప్రతినిధి ఒకరు రిజిస్ట్రేషన్ కోసం సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వచ్చారు. సంబంధిత రిజిస్ట్రేషన్ పక్రియ పూర్తి చేయడానికి మాజీ ప్రజా ప్రతినిధిని ఆమె లంచం డిమాండ్ చేసినట్లు సమాచారం. సీఎం చంద్రబాబుతో అత్యంత సన్నిహితంగా మెలుగుతూ ఉండే ప్రజా ప్రతినిధినే (మాజీ) సబ్ రిజిస్ట్రార్ లంచం అడగటం సర్వత్రా చర్చనీయాంశం అయ్యింది. ఈ విషయమై మాజీ ప్రజా ప్రతినిధిని ఆంధ్రజ్యోతి వివరణ కోరగా రిజిస్ట్రేషన్‌కు సంబంధిత రిజిస్ట్రార్ తనను లంచం అడగటం వాస్తవమేనన్నారు. అయితే తాను ఇవ్వడానికి నిరాకరించానని పని పూర్తి అయ్యిందని తెలిపారు. విశేషం ఏమిటంటే సదరు ప్రజా ప్రతినిధి స్థిరాస్థి కొనుగోలు చేయలేదు. బ్యాంక్ మార్టిగేజ్‌కు సంబంధించి రిజిస్ట్రేషన్‌కు వెళ్ళిన సందర్భంలో లంచం అడగడం గమనార్హం. ఇలా ఉండగా సబ్ రిజిస్ట్రార్ సుధారాణి స్థానికంగా ఉండే దస్తావేజు లేఖర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏ పనికి ఎంత వసూలు చేయాలనే అంశంపై దిశా నిర్దేశాలు చేసినట్లు పేరు చెప్పడానికి ఇష్టపడని ఒక లేఖరి తెలిపారు. వసూలు విషయంలో క్రమ శిక్షణ పాటించాలని కక్షిదారులు వద్ద తీసుకున్న మొత్తం సొమ్ము కొంత నొక్కేయకుండా నేరుగా ఇవ్వాలని లేఖర్లను ఆదేశించినట్లు తెలిసింది.

రిజిస్ట్రేషన్లలో జాప్యం

పాలకొల్లులో రిజిస్ట్రేషన్ పక్రియలో తీవ్ర జాప్యం జరుగుతున్నది. ఒక్కొక్క రిజిస్ట్రేషన్‌కు సుమారు 2 గంటలు సమయం పడుతుందని ఆస్తి కొనుగోలు దారులు అమ్మకం దారులు వాపోతున్నారు. మరో వైపు ఈసీలు, నకళ్ళకు దరఖాస్తులు చేసుకుంటే రెండు మూడు రోజులకు గాని ఇవ్వడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొత్తగా సబ్ రిజిస్ట్రార్ సుధారాణి బాధ్యతలు తీసుకున్న తరువాత సైతం పనులు ఏమంత మెరుగుపడలేదని పలువురు లేఖర్లు చెబుతున్నారు. రిజిస్ట్రేషన్ పక్రియలో అంతగా అనుభవం లేకపోవడంతో గంటలు కొద్ది వేచి ఉండాల్సి వస్తుందని చెబుతున్నారు. ఈసీలకు రెండు రోజులు, నకళ్ళకు మూడు రోజులు ఆస్తి విలువ సర్టిఫికెట్‌లకు అదే సమయం పడుతుందని కార్యాలయానకి వెళ్ళిన పౌరులు చెబుతున్నారు. ఇదేవిధానం కొనసాగితే తాము రిజిస్ట్రేషన్‌లకు ఇతర ప్రాంత కార్యాలయాలకు వెళతామని పలువురు లేఖర్లు హెచ్చరించడంతో తన పనితీరు మెరుగు పరుచుకుంటానని రిజిస్ట్రార్ హామీ ఇచ్చిందని ఒక లేఖరి తెలిపారు. ఈ సబ్‌రిజిస్ట్రార్‌పై గతంలోనూ పలు అవినీతి ఆరోపణలు ఉన్నట్లు తెలిసింది.

లంచం ఆరోపణల్లో నిజం లేదు

సబ్ రిజిస్ట్రార్ సుధారాణి

సంబంధిత ఆరోపణలపై సబ్ రిజిస్ట్రార్‌ను ఆంధ్రజ్యోతి వివరణ కోరగా లంచం ఆరోపణలలో నిజంలేదని అన్నారు. తాను ఎవరిని లంచం అడగలేదని రిజిస్ట్రేషన్‌లు వేగవంతంగానే జరుగుతున్నాయని ఈసీలు,నకళ్ళు నిర్ణీత సమయంలోనే ఇస్తున్నామని తెలిపారు. కార్యాలయ సిబ్బందిని సైతం అటువంటి వాటి జోలికి వెళ్ళవద్దని చెప్పానని తెలిపారు.




గడ్డిలోనే కూర్చున్న క్రీడాకారులు.. టెంట్ ఉన్నా కూర్చునే పరిస్థితి లేదు..

ఆటలపై చిన్నచూపేల ?

- బురదలోనే స్కూల్ గేమ్స్ పోటీలు
- టెంటూ లేదు..కుర్చీలూ లేవు
- తాగేందుకు చుక్కనీరు లేదు
- వెల్లువెత్తిన విమర్శలు

ఏలూరు రూరల్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): జిల్లాస్థాయి క్రీడాపోటీల నిర్వహణకు ముందస్తు ప్రణాళిక లేకపోవడంతో క్రీడా కారులకు ఇబ్బందులు తలెత్తాయి. ప్రభుత్వ పాఠశాల్లో విద్యార్థుల్లో దాగివున్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారులు ఎస్.జి.ఎఫ్ (స్కూల్‌గేమ్ ఫెడరేషన్)క్రీడలు నిర్వహిస్తున్నారు. ఏలూరు ఇండోర్ స్టేడియంలో బుధవారం వాలీబాల్, కబడ్డీ, ఇతర క్రీడా పోటీలు నిర్వహించారు. మంగళవారం కురిసిన వర్షానికి స్టేడియం బురదమయంగా మారింది. దీంతో పోటీల నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైంది. దీనికితోడు విద్యార్థులతో పాటు పీడీలు కూర్చొ నేందుకు కనీసం కుర్చీ కూడా వేయలేని పరిస్థితి . మంగళవారం ఇండోర్ స్టేడియంలో స్కేటింగ్ పోటీలు నిర్వహించారు. ఆ పోటీలకోసం వేసిన టెంట్ కిందకు వెళ్లి సేదతీరారు. బురదలోనే పోటీలు నిర్వహించారు. మంచినీరు కూడా లేదని కొంతమంది ఫిజికల్ డైరక్టర్లు వాపోయారు. మధ్యాహ్నం భోజనం అన్న క్యాంటీన్‌లో పెట్టించి చేతులు దులుపుకునే తీరును పలువురు విమర్శిస్తున్నారు. స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే పోటీల్లో సత్తాచాటిన విద్యార్థులకు ఉన్నతవిద్య, ఉద్యోగాల్లో అవకాశాలు మెండుగా ఉంటాయి. అందుకనే వీటిలో పాల్గొనేందుకు విద్యార్థులు ఆసక్తి కనబరుస్తారు. ప్రభుత్వం పోటీల నిర్వహణకు తగిన నిధులు కేటాయిస్తుంది. మరి ఆ నిధులు ఎస్‌జీఎఫ్ ప్రతినిధులు ఖర్చుచేసిన దాఖలాలు కనిపించలేదు. అధికారులు కూడా తూతూమంత్రంగా ఏర్పాట్లు చేయడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

సమ్‌థింగ్ స్పెషల్

ఉడుతా..ఉడుతా..దోస్త్..





కారులో షికారు..




పాలు తాగుతూ.. పెరుగన్నం తింటూ..

ఉడుతతో అరుణకుమారి స్నేహం

"ఇది నేను వెతికితే దొరికిన ప్రేమ కాదు... నన్ను వెదుక్కుంటూ వచ్చిన దోస్తు.." అంటూ మురిసిపోతుంటుంది మనుబోలు అరుణ కుమారి. ఎవరినైనా చూస్తే చాలు ఉరకలు పెట్టే ఉడత.. ఈమెతో కొంత కాలంగా దోస్తీ చేస్తోంది. వారి ఇంట్లో రాజభోగాలు అనుభవిస్తోంది. కొన్నాళ్లక్రితం చెట్టుపై నుంచి జారి ప్రమాదవశాత్తు కిందకు పడిన ఈ బుల్లి ఉడతను ఈమె రక్షించింది..దాన్ని కంటికి రెప్పలా చూసుకుంటోంది. అప్పటి నుంచి అది కూడా అంతే ప్రేమ చూపిస్తూ అరుణ కుమారి చుట్టూ తిరుగుతూ అల్లరి చేస్తుంటుంది. ద్వారకాతిరుమలలోని సంత మార్కెట్ ప్రాంతంలోని అరుణకుమారి ఇంట్లో ఆ..ఉడుత కూడా కుటుంబ సభ్యురాలైపోయింది. ఎదుటి వ్యక్తి నుంచి సహాయం పొంది మరుక్షణమే మర్చిపోయే ఈ రోజుల్లో ఒక చిరుప్రాణి ఎంతో కృతజ్ఞతతో ఆ ఇంట్లో వారితో బంధం ఏర్పరుచుకుంది. వీరిరువురి మధ్య నెలకొన్న ప్రేమాభిమానాలు చూపరులను అబ్బురప రుస్తున్నాయి. కన్నబిడ్డలా దానికి నిత్యం సిరంజి ద్వారా పాలు అందిస్తుందామె. బిస్కెట్లు, స్వీట్లు, పెరుగన్నం తినిపించడం చూస్తుంటే తల్లిప్రేమ ఏ ప్రాణిపైనైనా ఒకేలా ఉంటుంది కదా..అనిపిస్తుంది. వీరు ఎక్కడకు వెళ్లినా వారితో పాటే కారులో షికారుకెళుతుంది. "ఒక్కో రోజు కనిపించకుండా మాయమవుతుంటుంది. తర్వాత రోజు దానంతట అదే ఇంటికి వస్తుంది. "అంటూ అరుణ కుమారి దాని ముచ్చట్లు చెప్పుకొచ్చారు..

- ద్వారకాతిరుమల



జనార్ధవరంలో దిగబడిన వాహనం

దిగబడుతున్నాయ్!

- శిథిల రోడ్లతో వాహనచోదకుల పాట్లు
- తక్షణ మరమ్మతులకు వినతి



ముదినేపల్లిలో ధ్వంసమైన గుడ్లవల్లేరు రోడ్డు

చాట్రాయి, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): పై ఫొటో చూశారుగా రహదారిపై గోతిలో వాహనం దిగబడింది. ఐదేళ్లగా ఆర్‌అండ్‌బీ రహదారులకు మరమ్మతులు లేక గోతులమయంగా మారాయి. ఇటీవల కురుస్తున్న వర్షాలకు గోతుల్లో నీరు నిలిచి వాహనాల తాకిడికి రోజురోజుకు గుంతలు మరీ పెద్దవవుతున్నాయి. మండలంలో ఛిద్రమైన ఆర్‌అండ్‌బీ రహదారుల గోతుల్లో వాహనాలు దిగబడి వాహన చోదకులు అవస్థలు పడుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి వెంటనే రోడ్లుకు మరమ్మత్తులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు. దీనిపై ఆర్‌అండ్‌బీ నూజివీడు డీఈఈ బాబూరావు మాట్లాడుతూ మరమ్మతులకు ప్రభుత్వం రూ. 1.90 కోట్లు మంజూ రు చేయగా టెండర్లు ఖరారు చేశామని, వారం రోజుల్లో పనులు ప్రారంభిస్తామ న్నారు.

నడకే నరకం..

ముదినేపల్లి: వర్షాలకు ముదినేపల్లి - గుడ్లవల్లేరు ప్రధాన రహదారి ధ్వంసమైంది. ముదినేపల్లి నుంచి విన్నకోట వరకు అడుగడు గునా గోతుల గండంగా మారింది. గురజ వరకు ఈ రహదారిపై నడకే నరకయాతనగా ఉంది. ప్రాథమిక పాఠశాల లకు వెళ్లే విద్యార్థులు గోతుల రోడ్డులో వెళ్లేందుకు ఇబ్బం దులు పడుతు న్నారు. ఏడాదిన్నరగా ఈ రహదారి భారీ గోతులమయమై ప్రమాదకరంగా ఉన్నా ఆర్‌అండ్‌బీ అధికారులు పట్టించుకోకపోవటంతో తరచూ ఆటోలు, ద్విచక్ర వాహనదారులు గోతుల్లో పడి ప్రమాదాల బారిన పడుతున్నారు.

ఫెన్సింగ్ పోటీలు ప్రారంభం

కైకలూరు(ముదినేపల్లి), అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): కైకలూరు వైవీఎన్నార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కృష్ణా వర్సిటీ ఇంటర్ కాలేజియేట్ పురుషులు, మహిళల ఫెన్సింగ్ పోటీలు బుధవారం కైకలూరు రూరల్ ఎస్సై రాంబాబు ప్రారంభించారు. కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఉదయప్రకాశ్ ఆధ్వర్యం పీడీలు హరిప్రసాద్, మణిప్రసాద్, జీవీ కృష్ణమోహన్, ఏఎన్‌ఆర్ కళాశాల పీడీ గోపి తదితరులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో విజేతలు నవంబరు 6న జమ్ముకాశ్మీర్‌లో జరిగే ఆలిండియా ఫెన్సింగ్ టోర్నమెంట్స్‌లో పాల్గొంటారని పీడీ శివనాగరాజు తెలిపారు.

బీఐఎస్-ట్రిపుల్ ఐటీ ఎంవోయూ

నూజివీడు, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): పరిశ్రమ, విద్యాసంస్థల మధ్య సంబంధాలను పెంపొందించాలని బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ డైరెక్టర్ పీవీ శ్రీకాంత్ అన్నారు. నూజివీడు ట్రిపుల్ ఐటీతో ఆర్జీయూకేటీ నూజివీడు క్యాంపస్ డైరెక్టర్ డాక్టర్ అమరేంద్ర కుమార్‌లు ఎంఓయును కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్‌లో పరిశోధన, విద్య భాగస్వామ్యాలకు మార్గం సుగమం చేసేలా నాణ్యమైన విద్యను ప్రోత్సహించటానికి తాము కృషి చేస్తామన్నారు. డీన్ శ్రావణి, ఏవో బి.లక్ష్మణరావు, అసోసియేట్ డీన్ జ్యోతిలాల్‌నాయక్ పాల్గొన్నారు.

నట్టల నివారణ మందు పంపిణీ

ముసునూరు, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): గొర్రెల కాపరులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం సబ్సిడీ పథకాలను అమలు చేస్తోందని టీడీపీ గ్రామ అధ్యక్షుడు బొల్లినేని బుజ్జియ్య, నాయకుడు చలమాల వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం గోపవరం, లోపూడి గ్రామాల్లో జీవాలకు నట్టల నివారణ మందు పంపిణీని ప్రారంభించారు. లోపూడిలో 15మంది రైతులకు గాను 1000 జీవాలు, గోపవరంలో సూమారు 3వేలు జీవాలకు నట్టల మందును పశు వైద్యసిబ్బంది వేశారు. కూటమి నాయకులు పాల్గొన్నారు.



యూటీఎఫ్ కార్యవర్గం

నూజివీడు, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): వైసీపీ తీసుకువచ్చిన జీవో 117ను రద్దుచేసి పూర్వ ప్రాథమిక పాఠశాల వ్యవస్థను పునరుద్ధరించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ లక్ష్మణరావు అన్నారు. నూజివీడు మండల యూటీఎఫ్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. యూటీఎఫ్ నూజివీడు మండల అధ్యక్ష, ప్రధాన కార్యద ర్శులుగా బొద్దుకోళ్ళ బాబూరావు, మల్లెల చెన్నకేశవ రావు, గౌరవాధ్యక్షుడిగా టి.ప్రభాకర్‌రావు, సహ అధ్యక్షులుగా రఘుబాబు, పి.ఎస్.ఆర్ దీవెన, కోశాధికారిగా సంపత్‌కుమార్ ఎన్నికయ్యారు.

26 నుంచి గ్రామసభలు

మండవల్లి అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): మండలంలో ఈ నెల 26 నుంచి గ్రామ సభలు నిర్వహించ నున్నట్టు మండవల్లి తహసీల్దార్ గోపాల్ బుధవారం తెలిపారు. రైతులకు సమస్యలుంటే తమ డాక్యుమెంట్లు, ఇతర ఆధార పత్రాలతో గ్రామసభల్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ నెల 26న పత్తిపాడు, భైరవపట్నం 29న చావలిపాడు, లోకుమూడి, 30న సింగనపూడి, నవంబరు 1న మూడు తాళ్లపాడు, 2న శోభనాద్రిపురం అగ్రహారం, అప్పాపురం, 5న అయ్యవారి రుద్రవరం, 6న మండవల్లి, 7న గన్నవరం, మొకాసా కలవపూడి, 8న లింగాల, 12న కానుకొల్లు, 13న చింతలపూడి, 14న పసల పూడి, లేళ్లపూడి గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తామన్నారు.

కైకలూరులో వైసీపీకి షాక్

ఎంపీపీ, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు బీజేపీలో చేరిక



కైకలూరు (ముదినేపల్లి), అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): కైకలూరులో వైసీపీకి గట్టి షాక్ తగిలింది. గతంలో ఆ పార్టీ ఎమ్మెల్యేకి విధేయులుగా ఉన్న కైకలూరు ఎంపీపీ అడవి వెంకట కృష్ణమోహన్, కైకలూరు మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు, దొడ్డిపట్ల సర్పంచ్ చెరుకువాడ బలరామరాజు ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఎన్డీయే ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులమై బీజేపీలో చేరినట్లు వారు తెలిపారు. వీరికి పార్టీ కండువా కప్పి కామినేని బీజేపీలోకి ఆహ్వానించారు. మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠలరావుతో పాటు బీజేపీ నాయకుడు వేంపాటి విష్ణురావు, టీడీపీ నాయకుడు బలే ఏసురాజు జనసేన నాయకులు కొల్లి వరప్రసాద్, తులసీ పూర్ణ తదితరులు ఎంపీపీని, సర్పంచ్‌ని అభినందించారు.

భూముల సబ్ డివిజన్‌కు చర్యలు

ముదినేపల్లి, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): భూముల డ్రోన్ రీ సర్వేలో లోపాలను సరి చేసేందుకే ప్రభుత్వం రీ సర్వే గ్రామసభలను నిర్వహిస్తోందని ముదినేపల్లి తహసీల్దార్ ఎస్‌కె సుబానీ తెలిపారు. మండలంలోని ములకలపల్లి, అల్లూరు, ఈడేపల్లి గ్రామాల్లో గ్రామసభలను నిర్వహించారు. ఈడేపల్లిలో పలువురు రైతులు రీ సర్వే వల్ల జాయింట్ ఎల్‌పిలతో ఇబ్బందులు పడుతున్నామని, బ్యాంకుల్లో వ్యక్తిగతంగా తమ భూమిపై రుణాలు తీసుకునే అవకాశం కూడా లేకుండా పోతోందని ఫిర్యాదు చేశారు. దీంతో ఫిర్యాదును పరిశీలించి భూముల సబ్ డివిజన్‌కు చర్యలు తీసుకుంటామన్నారు. అల్లూరులో జాయింట్ ఎల్‌పీలతో రైతులు ఎదు ర్కొంటున్న ఇబ్బందులను తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు నాగరాజు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. సర్పంచ్‌లు ఎ.వెంకటేశ్వర రావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

కలిదిండి: భూ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ రామకృష్ణ అన్నారు. బుధవారం సానారుద్రవరంలో భూ రీ సర్వేపై గ్రామసభ నిర్వహించగా భూ సమస్యలపై 200 మంది రైతులు అర్జీలు సమర్పించారు. సర్పంచ్ రాజేశ్వరమ్మ, ఆర్ఐ శ్యామల, సర్వేయర్ మహ్మద్ షమీ, వీఆర్వో సారథి తదితరులు పాల్గొన్నారు.

సమయం లేకే రీసర్వేలో లోపాలు

చాట్రాయి, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): అప్పటి ప్రభుత్వం భూముల రీసర్వేకి సమయం తక్కువ ఇవ్వటం, టార్గెట్ నిర్ణయించటం వలన కొన్ని లోపాలు తలెత్తిన విషయం వాస్తవమేనని మండల సర్వేయర్ ప్రేమ్‌కుమార్ అన్నారు. కొత్తగూడెంలో బుధవారం జరిగిన రీసర్వే గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఆన్‌లైన్‌లో ఉన్న రికార్డులను రైతులు పరిశీలించుకొని లోపాలుంటే అర్జీ సమర్పించాన్నారు. టీడీపీ నాయకులు వెల్ది నాగేశ్వరరావు, రాజారత్నం, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



కొల్లేటికోట బీసీ హాస్టల్‌ను తనిఖీ చేస్తున్న కైకలూరు మెజిస్ట్రేట్ లక్ష్మి

చట్టాలపై అవగాహన ఉండాలి

కైకలూరు (ముదినేపల్లి), అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): విద్యార్థి దశలోనే బాలలు తమ హక్కులకు సంబంధించిన చట్టాలపై అవగాహన పెంచుకోవాలని మండల లీగల్ సర్వీసెస్ చైర్మన్, కైకలూరు మెజిస్ట్రేట్ వీఎన్‌వీఎల్ లక్ష్మి తెలిపారు. బుధవారం ఆమె కొల్లేటికోట బీసీ బాలుర హాస్టల్‌ను తనిఖీ చేశారు. విద్యార్థులకు బాలల హక్కుల చట్టాలను వివరించారు. ప్యానెల్ అడ్వొకేట్ ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదుపై శ్రద్ధ చూపాలి: కోటప్రోలు

ముదినేపల్లి, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): బీజేపీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేసేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక దృష్టి సారించాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణారావు కోరారు. బుధవారం సింగరాయపాలెంలో పార్టీ మండల అధ్యక్షురాలు నాగలక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైల్వే విజయవాడ డివిజన్ స్టేషన్ కమిటీ సభ్యుడు మేడిమి చిట్టిబాబు, పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు.

ఫారం-18 పంపిణీ

ముసునూరు, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): గోపవరంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు హక్కు నమోదుపై టీడీపీ గ్రామ అధ్యక్షుడు బొల్లినేని బుజ్జియ్య ఆధ్వర్యంలో కూటమి నాయకులు ఇంటింటికి వెళ్ళి అర్హులకు ఓటు నమోదు పత్రం ఫారం-18ను అందజేశారు.



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన బాలికలతో ఉపాధ్యాయులు

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు గురుకుల బాలికలు

ముసునూరు, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): ముసునూరు గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినులు రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్టు ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ సీహెచ్. యామినీదేవి తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జగ్గయ్యపేటలో మంగళవారం జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో అండర్-17 విభాగంలో కె.సాయి సింధు, బి.సుభాషిత, పి.జ్యోతి, పూజిత, అండర్-14 విభాగంలో ఎస్. స్నేహలత రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్టు తెలిపారు.

ప్రజా పోరాటాలనే ప్రతిపక్షంగా నిలబెట్టండి

నూజివీడు టౌన్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): ప్రజా పోరాటాలనే ప్రతిపక్షంగా నిలబెట్టేలా కమ్యూనిస్టులు పోరాట పంథాతో ముందుకు సాగాలని సీపీఐ (ఎంఎల్) పొలిట్ బ్యూరో సభ్యుడు శంకర్, రాష్ట్ర కార్యదర్శి బి.బంగార్రావు పిలుపునిచ్చారు. నూజివీడు అమర్‌భవన్‌లో జిల్లా కార్యదర్శి డి.హరనాథ్ అధ్యక్షతన పార్టీ ఉమ్మడి కృష్ణా జిల్లా కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఆలయ వ్యవహారాల్లో ప్రభుత్వ జోక్యం ఉండకూడదన్నారు. పార్టీ రాష్ట్ర నాయకులు అరుణ, కల్యాణ్, కృష్ణా తదితరులు పాల్గొన్నారు.

చేపల వేటకు వెళ్లి గల్లంతు

కైకలూరు (ముదినేపల్లి), అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): చేపల వేటకు వెళ్లి బుధవారం కైకలూరు మండలం పందిరిపల్లిగూడెం వద్ద ఆ గ్రామానికి చెందిన ఘంటసాల అంతర్వేది (34) అనే వ్యక్తి గల్లంతయ్యాడు. నాటుపడవపై కొల్లేరులో చేపల వేటకు వెళ్లి సరస్సులో నీటి ఉధృతి కారణంగా పడవ బోల్తా పడడంతో అంతర్వేది మునిగిపోయాడు.

ఫైనాన్స్‌పై జేసీబీ కొనుగోలు చేసిన ఎంపీటీసీ పరారీ

గాలించి తీసుకువస్తుండగా అనుమానాస్పద మృతి

పోలీసుల అదుపులో 12 మంది నిందితులు



జగన్నాథం (ఫైల్)

ముసునూరు, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): జేసీబీ వాహనం కొనుగోలు చేసిన వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందటంపై పోలీసు లు దర్యాప్తు చేస్తున్నారు. ముసునూరు ఎస్సై ఎం.చిరంజీవి తెలిపిన వివరాల ప్రకా రం ఏలూరు జిల్లా ముసు నూరు మండ లంలోని కాట్రేనిపాడు గ్రామానికి చెందిన గుత్తి నాగబాబు ఫైనాన్స్‌పై కొనుక్కున్న జేసీబీ వాహనాన్ని ఏడాది క్రితం చిత్తూరు జిల్లా పాలస ముద్రంకు చెందిన ఎంపీటీసీ కంచి జగ న్నాథం (46) అనే వ్యక్తికి అమ్మాడు. కంటి న్యూషన్ ఫైనాన్స్‌పై కొనుగోలు చేసి జగ న్నాథం ఫైనాన్స్ వాయిదాలు చెల్లించ కుండా, యాజమాని ఫోన్‌కి అందుబాటు లోకి లేకుండా, వాహనాన్ని వేరే వ్యక్తికి అమ్ముకున్నాడు. యజమాని నాగ బాబుకు ఫైనాన్స్ ఇచ్చిన వారి నుంచి ఒత్తిడి ఎక్కువవడంతో రెండు నెలలు క్రితం ముసునూరు పోలీసులకు ఫిర్యాదు చేశా డు. ఈ క్రమంలో శ్రీకాకుళం, రాజమ ండ్రి, ఏలూరు, కర్నూలు జిల్లాలకు చెందిన జగ న్నాథం బాధితులు కొంతమంది, నాగబాబు కలిసి ఈ నెల 21న చిత్తూరు వెళ్ళి జగన్నాథంను గాలించి పట్టుకు న్నారు. అదే రోజు జగన్నాథం కిడ్నాప్‌కు గురయ్యాడని కుటు ంబ సభ్యులు చిత్తూరు జిల్లా డి-నె ల్లూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమో దైంది. అయితే బాధితు లు జగ న్నాథాన్ని కారులో ముసు నూరు తీసుకు వస్తున్న క్రమంలో మంగళ వారం తెల్లవారుజామున కాట్రేనిపాడు శివారులో అతను మల విసర్జన చేయాలని దిగి పారిపోయాడు. వెతుకు తుండగా ఒక పామాయిల్ తోటలో విగత జీవిగా పడి ఉండ టంతో నూజివీడు ప్రభుత్వ ఆసుపత్రి తీసుకువెళ్ళగా మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. దీంతో నూజివీడు రూరల్ సీఐ రామకృష్ణ ఆధ్వర్యంలో 12 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. అయితే డి-నెల్లూరులో కిడ్నాప్ కేసు నమోదు కావడంతో చిత్తూరు పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారని, వారికి సహకారం అందిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. బుధ వారం జగన్నాథం మృతదేహానికి పోస్టు మార్టం నిర్వహించి బంధువులకు అప్పగించినట్లు ఆయన చెప్పారు.

మెప్మాకు ఫుడ్ కోర్టుల నిర్వహణ

నూజివీడు టౌన్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి) : నూజివీడు ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో ఫుడ్ కోర్టు, ఇతర షాపుల నిర్వహణకు సంబంధించి మెప్మాతో నూజివీడు ట్రిపుల్ ఐటీ క్యాంపస్ అధికారులు ఎంవోయూ కుదుర్చుకున్నారు. కొంత కాలంగా ఫుడ్ కోర్టు నిర్వహణపై అనేక ఆరోపణలు రాగా విద్యార్థుల సౌకర్యార్థం ఫుడ్ కోర్టు, షాపుల నిర్వహణను మెప్మాకు అప్పగించినట్లు డైరెక్టర్ అమరేంద్రకుమార్ తెలిపారు. మెప్మా ప్రతి నిధులు కె.ఉదయశ్రీ, జి.అఖిల పాల్గొన్నారు.

'గేట్'కు సిద్ధం కావాలి

నూజివీడు టౌన్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): ట్రిపుల్ ఐటీ విద్యార్థులు గేట్ పరీక్షకు సంసిద్ధులు కావాలని టీఎస్‌పీసీ కో-ఆర్డినేటర్ సీహెచ్ సతీష్ కుమార్ అన్నారు. ఆర్జీయూకేటీ నూజివీడు, శ్రీకాకుళం క్యాంపస్ విద్యార్థులకు గేట్ పరీక్షలకు సిద్ధమయ్యే విధానం, ఇతర అంశాలపై వివరించారు. డీన్ కో-ఆర్డినేటర్ చిన్నారావు, డిప్యూటీ ఏవో సతీష్ కుమార్, ఈసీఈ హెచ్‌వోడీ సుధారాణి తదితరులు పాల్గొన్నారు.



రోగి వైద్యానికి ప్రభుత్వ సాయం

నూజివీడు టౌన్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం పేదల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని సీఎం సహాయ నిధి ద్వారా వైద్య సాయాన్ని అందిస్తుందని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. నూజివీడులోని తన కార్యాలయంలో ముసునూరు మండలం వేల్పుచర్లకు చెందిన జరపల భవానికి రూ. 98,708ల చెక్కును అందించారు. ఏఎంసీ వైస్ చైర్మన్ దానం వెంకటేశ్వరరావు, టీడీపీ శ్రేణులు పాల్గొన్నాయి.



యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షుడికి సత్కారం

కైకలూరు (ముదినేపల్లి), అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): కైకలూరు నియోజకవర్గ యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన వెంకటాపురం మాజీ సర్పంచ్ కరేటి శ్రీహరిని బుధవారం కైకలూరులో సంఘం మాజీ చైర్మన్ నున్న భగవానులు, సభ్యుడు గంగుల అశోక్ తదితరులు సత్కరించారు.

కలిదిండి ఎస్ఐగా వెంకటేశ్వరరావు



కలిదిండి, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): కలిదిండి ఎస్ఐగా వేముల వెంకటేశ్వరరావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గణపవరంలో ఎస్ఐగా పని చేస్తున్న ఆయన బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇంతకు ముందు ఇక్కడ ఎస్ఐగా పని చేసిన ప్రియకుమార్ రాజమహేంద్రవరం సమీపంలోని బొమ్మూరు బదిలీ అయ్యారు.

ఆకతాయిలకు కౌన్సెలింగ్

చాట్రాయి, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): చాట్రాయిలో స్కూల్స్, కాలేజీ వద్ద అల్లరి చిల్లరగా తిరుగుతున్న యువకులను బుధవారం అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌లో తల్లిదండ్రుల ఎదుట ఎస్సై రామకృష్ణ కౌన్సెలింగ్ ఇచ్చారు. మళ్ళీ ఇటువంటి సంఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.